R.No.M 3152. Estd. 1930
LICENCE NO. 4.

జమీన్‌రయితు

ZAMIN RYOT
THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)
సంపాదకుడు: నెల్లూరు గోపాలకృష్ణారెడ్డి, ఎం. ఏ. యర్ యర్. బి., ఎఫ్. ఆర్. ఇ. ఎస్

సంపుటం 18 సంచిక 18	శుక్రవారం - 2-5-47 - నెల్లూరు.	వెల 0—1—0

ఆంధ్రదేశంలో అగ్నిప్రమాదాలు

వెంకటగిరితాలూకా పారపోలుగ్రామం 28 తేది అగ్నిదేవునికిఆహుతైంది. వుండే 63 యిండ్లలో 42 యిండ్లు కాలిపోయ్యాయి. పూర్తినష్టం ఒక లక్షరూపాయలుంటుందని గృహనిర్మాణము కడితర పునరుద్ధరణ కార్యకలాపానికి ప్రభుత్వం సాయపడాలని ఆ తాలూకా కాంగ్రెసుకార్యదర్శి రామానాయుడుగారు కోరుచున్నారు.

రాజమండ్రిలో 25 తేది కార్మికులు, పేదవారు నివసించేప్రదేశంలో 2 వేల యిండ్లదాకా కాలిపోయ్యాయి. యీప్రమాదంవల్ల ఐదులక్షలరూపాయల నష్టముంటుందట. వేలాదిగాప్రజలు తినితిండి - కట్టగుడ్డ - నిలవనీడలేక చంటిపాపలతో, చెట్లనీడలలో తలదాచుకొంటున్నారు.

"రైతుకూలీ ప్రజారాజ్యాన్ని సాధించేవరకు కాంగ్రెస్‌యొక్క చారిత్రాత్మక అవసరముంది"

"నేనుహైకమాండుకు వణికేవాణ్ణికాదు"-మాజీప్రధానిప్రకాశంగారు
"వ్యక్తులు ఎంతగొప్పవారైనా హైకమేండుకులోకువే" ఓబులురెడ్డి

తిరువూరు రాజకీయమహాసభలో ఓబులురెడ్డి, ప్రకాశంగార్ల వుపన్యాసాలు





తిరువూరుతాలూకా రాజకీయమహాసభ ఏప్రెల్ 14 తేది ముష్టిపాడులో జరిగింది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. మాజీప్రధాని ప్రకాశంపంతులుగారు సభను ప్రారంభించారు.

ప్రకాశంగారి ప్రారంభోపన్యాసము

శ్రీ టంగుటూరు ప్రకాశంగారు సభలో ప్రారంభోపన్యాసమిస్తూ యీమధ్య మంత్రివర్గ గొడవల్ని గూర్చి, వాటి విషయంలో కాంగ్రెస్ అగ్రనాయకుల విధానాన్ని విమర్శిస్తూ యిలాఅన్నారు. "నేను కాంగ్రెస్‌కు, కాంగ్రెస్ అగ్రనాయకులకు వణికేవాణ్ణి కాదు. నేనే కొన్నిదినాలలో మీకు నిర్మాణాత్మకంగా కార్యక్రమమిస్తాను. నేనుచెప్పినట్లుగా మీరు నడువవలసివుంటుంది. త్వరలో ఎన్నికలొస్తాయి. అప్పుడు 18 సంవత్సరములొచ్చిన యువన్నందికి స్త్రీపురుష భేదంలేకుండా ఓటింగ్‌హక్కు వస్తుంది. నేను వచ్చి అప్పుడు చెప్తాను. ఎవ్వరికి ఓటివ్వవలసింది, అభ్యర్థుల అర్హతలను మీరుపరిశీలించి ఓట్లు యివ్వ వలసి వుంటుంది." అని అన్నారు.

ఓబులురెడ్డిగారి వుపన్యాసం.

మహాసభకు అధ్యక్షతవహించిన శ్రీ ఓబులురెడ్డిగారు ప్రకాశంగార్నిగురించిచెప్తూ యిలాఅన్నారు.

"ప్రకాశంగారు చాలా గొప్పవ్యక్తి. మొదట్లో యీయనంటె మాకు కలిగినకోపము పట్టానిది మా ప్రజలకు, ముఖ్యంగా రైతులకు అన్యాయంచేస్తున్నాడనిపించి. యీయన ప్రధానిగావున్నపుడు ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి బయలుదేరింది. యీయన మంది ఆశించినంతగా రైతాంగానికి సౌకర్యాలు కల్పించలేకపోయ్యారు. కాని యీయన ప్రధానమంత్రిత్వ భ్రష్టతపొంది బయటపడినప్పుడు తిరిగి ప్రజలలో అత్యద్భుతంగా కలిసి మెలిసి పనిచేస్తున్న పుడే ప్రజలయొక్క అమరాగాన్ని, తాను మంత్రిగావున్నప్పటికంటే పొందగలుగుతున్నారు. బహుశా ఆయన మంత్రిగావున్నపుడు ప్రజలకు మేలుచేయలేకపోవడానికి తగినంత ఇబ్బందివుండాలి.

వ్యక్తులు - కాంగ్రెస్.

"అయితే వ్యక్తులు ఎంతగొప్పవారైనను హైకమేండునకు లోకువే

కాంగ్రెస్ నశించదు.

"స్వతంత్రంరాగానే కాంగ్రెస్ నశిస్తుందని కొంతమంది చెబుతున్నట్లుగా జరగదు. కాంగ్రెస్ స్వరాజ్యం వచ్చినతర్వాతగూడా వుండితీరుతుంది. వుండవలసినఅవసరమూ వున్నది. బ్రిటిష్‌వాళ్లు మనదేశాన్ని విడిచినంతమాత్రాన పూర్ణమైనస్వరాజ్యమువచ్చినట్లు భావించరాదు. ఆచార్య కృపలానీచెప్పినట్లు వచ్చినస్వరాజ్యము ఆర్థికస్వరాజ్యమునకు దారితీసి, అది రైతు కూలీ ప్రజల అందుబాటుకు వచ్చినపుడె అది నిటమైన స్వరాజ్యమవుతుంది. అట్టి స్వరాజ్యానికే రైతు కూలీ ప్రజారాజ్యమంటారు. మహాత్మగాంధీ రంగాగారిమధ్య జరిగిన సమావేశములలో గాంధీగారు రైతు కూలీ ప్రజారాజ్యానికి కాంగ్రెస్ కృషిచేస్తుందన్నారు. కనుక యీఆశయాన్ని సాధించేవరకు కాంగ్రెస్‌యొక్క చారిత్రాత్మక అవసరమున్నది.

"బ్రిటిష్‌వాళ్ళు మనదేశాన్ని వదిలిపెట్టి వెళ్ళిన తరువాత దేశములోని వివిధరాజకీయ కక్షలు తమ తమ పార్టీలను అభివృద్ధిపరచుకోవాలనే కాంక్షతో అరాచకాన్ని పురికొల్పుతారు. వుత్తరహిందుస్తానంలో మతకలహాలపేరట నేడు జరుగుతున్న హింసాకాండ స్వరాజ్యానంతరం దక్షిణభారతదేశంలో, తదితర భాగాలలో వర్గపోరాటాలుగా మారి భారతదేశం బ్రహ్మాండమైన అగ్నిగుండంగా తయారయ్యే సూచనలు గోచరిస్తున్నాయి.

కాంగ్రెస్‌కృషి : వ్యతిరేకపార్టీల పంథా.

"ప్రస్తుతం జిల్లాల్లో మనకు కనబడుతున్న సమ్మెలు సర్వత్రావ్యాపించి పల్లెలలో సైతము రైతులకు, వ్యవసాయ కూలీలకు మధ్యపోరాటంగాక, కాంగ్రెస్, రైతుకాంగ్రెస్ వారిమధ్య సామరస్యము, సౌభ్రాతృత్వము పెంపొందజేసి, గాంధీగారు కలలుగంటున్న రామరాజ్యానికి దారితీసేరైతుకూలీ ప్రజారాజ్యాన్ని సృష్టించ తీవ్రకృషి జేయుచుండగా కమ్యూనిస్టుపార్టీవలె మిగత అనేకపార్టీలు తమ స్వప్రయోజనంకోసం, వీరివీరి మధ్య చీలికలుబెట్టి తాము బలపడుటకు ప్రయత్నం జేస్తున్నవి. అందువలన రేపురాబోయే వుత్పాతాలన్నిటిని ఎదుర్కొనేదానికి ఒక కాంగ్రెస్‌ద్వారానే వీలవుతుంది. కనుక కాంగ్రెస్ ప్రభుత్వమువలనజరిగే లోపాలను, లోపాలవలన కలిగే అసంతృప్తికారణంగా ప్రజలయొక్క భక్తివిశ్వాసాలు కాంగ్రెస్‌పట్ల సడలరాదు. మీరు మిక్కిలి జాగరూకులుకావాలి. రాష్ట్రకాంగ్రెస్ యావత్ప్రపంచ రైతునాయకుడైన రంగాగారి నాయకత్వం క్రింద రైతాంగానికి ఎట్టిఆపదలు రాకుండా జేస్తుంది" అని అన్నారు.

రైతు - కూలీ - ప్రజారాజ్యమే ప్రపంచశాంతికి శరణ్యం.

"భారతజాతీయవిప్లవశక్తిమైన కాంగ్రెసు పుట్టుక వృద్ధి, క్రమానుగతములను పరిశీలించుడో, కాంగ్రెసు ఎన్నికప్రణాళికలు, తీర్మానాలు శ్రద్ధగ తిలకించుడో, కాంగ్రెసులో నానాటికి నన్యపోషణిస్తుతత్వము, రసికవాద వ్యతిరేకత హెచ్చుచున్నట్లు స్పష్టమౌతుంది. కరాచీ ప్రాథమిక హక్కులతీర్మానం, ఫైజుపూర్‌రైతాంగ కార్యక్రమం, చారిత్రాత్మకమైన ఆగస్టుతీర్మానము, మీరట్‌ఆశయ ప్రకటన తీర్మానము యివన్నీ కాంగ్రెసులోని సన్యపోషణిస్తుతత్వమును ధృవపరుస్తున్నాయి.

అటు సోవియట్‌రష్యా అనుభవము కార్మికవర్గ అధిపత్యము ఆచరణ యుక్తంగాదని చాటింది.

"జర్మనీ, యిటలీలపతనం (రైతు, కార్మికేతర శ్రామికుల) మధ్యతరగతి ప్రజలఆధిపత్యం శ్రేయోదాయకంగాదని తేల్చింది.

"ఇకపోతే అన్ని దోపిడులకు మూలాధారమైన ప్రపంచమార్కెటు, మారకపు విధానం దోపిడిసంతమందించే పతిత ప్రజావిప్లవతత్వమే ప్రపంచశాంతికి శరణ్యమైంది. పొలాలలో, ఫ్యాక్టరీలలో, యితరత్రా పనిచేసే శ్రమజీవులందరకు రాజ్యాధికారం చేకూర్చుటే - అంటే రైతు, కూలీ ప్రజారాజ్యమే పతితప్రజా విప్లవాశయము. ఇదే ప్రపంచానికి శాంతిభిక్షనిడు నవయుగసూత్ర విప్లవసిద్ధాంతం, నిరుడు ఆచార్య రంగాగారు లండన్, కోపెన్‌హాగన్ (స్విడ్జర్లాండ్)లలో జరిగిన ప్రపంచవ్యవసాయక సభలకు వెళ్ళినపుడు గాంధీజీ లోకానికందిస్తున్న 'రైతు - కూలీ, ప్రజారాజ్యాశయము'ను గురించి పలువురు ప్రతినిధులకు నచ్చచెప్పగల్గారు. త్వరలోనే రంగాగారు తిరిగి ప్రపంచరైతుమహాసభకు భారత ప్రతినిధివర్గనాయకునిగా వెళ్లబోతున్నారు. వారి యీ యూరప్‌యాత్ర ప్రపంచ రైతు, కూలీ, ప్రజారాజ్యసాధనకు నాందియగుగాక.

"జాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల ఒత్తిడివల్ల బ్రిటిష్ సామ్రాజ్యాధికారం యీ దేశంనుంచి వైదొలగుటకు సిద్ధమౌతున్నది. 1948 జూనులోగా భారతదేశాన్నుంచి వెడలిపోతామని అట్లీప్రధాని ప్రకటించాడు. స్వతంత్ర భారత స్నేహం అంతర్జాతీయంగా బ్రిటన్‌కు యెంతో లాభదాయకము, అవసరము కావునఅది చిత్తశుద్ధితో చేసిన ప్రకటనేయని భావించుదాం. దుర్బుద్ధితో చేయబడిన ప్రకటనగనే పరిణమించినా, సామ్రాజ్యాధికారాన్ని తరిమి గొట్టగల శక్తిని, బలాన్ని, బలగాలను సమీకరించుకొనే అస్థితికి తయారైవుంటాం. కావున యీ జాతీయాంతర్జాతీయ విప్లవ శక్తుల, బలగాల సమీకరణకు కాంగ్రెసు వాదులు, కాంగ్రెసు సంఘాలు, కాంగ్రెసు మంత్రులుగూడ యెకోన్ముఖముగ కృషిచేయాలి.

యిదీ కాంగ్రెసు మంత్రాంగమే.

నూతన మంత్రివర్గాన్నిగూర్చి మాట్లాడుతూ ఓబులురెడ్డిగారిట్లనిరి

"మనరాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రివర్గమేర్పడి సంవత్సరంగాకముందే మంత్రులు మారవలసివచ్చింది. మంత్రులెవరైనా అది కాంగ్రెస్ మంత్రివర్గమే. వారనుసరించేది కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికనే కావున నూతనముగఏర్పడిన ఓమందూరు మంత్రివర్గానికిగూడా ప్రజలు వారికి తగినంతవ్యవధినివ్వాలి. వారు ప్రజాసేవా ప్రణాళికలు బయటపెట్టకముందే వారిపై ధ్వజంసాగించడం తగదని విజ్ఞప్తిచేస్తున్నాను. నూతనప్రభుత్వమూ తాము ఎట్టిపరిస్థితులలో ప్రభుత్వాధికారమువహించినది గమనించి, తమ కార్యప్రణాళికలను కాంగ్రెస్‌సంఘాల తోడ్పాటుతో సమర్థ జరుపబూనుట శ్రేయస్కరమని నుడివిరి.

సహకారసంఘాలు ప్రజలకు అత్యంతవుపయోగమైనట్టివని, వాటిని రద్దుచేయబూనడం అన్యాయమని, ధాన్యాదులకు న్యాయమైనధరలివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ వుపన్యాసమును ముగించిరి.

—మా ప్రత్యేకవిలేఖరి.

అ జా త శ త్రు

— అభినయం —
రచయిత: శ్రీ చంద్రశేఖరకవ్యశ్రీ.

రచన సులభశైలి, ముద్దులొలికే అచ్చతెనుగు పదాలు అక్కడక్కడా దొర్లించి అందంతెచ్చాడు కవి. గంభీరభావాలు మెఱుపుతీవెల్లా మెరుస్తున్నవి మెదడుకు మేతపెడుతూ.
—ఆచార్య ఆత్రేయ.

82 పేజీలు : శుభ్రమైన తెల్లనికాగితం : మూల్యం ముప్పావలా.

వి. వి. నాయుడు అండ్ సన్సు,
బుక్ సెల్లర్సు, పబ్లిషర్సు, నెల్లూరు.



ఇన్నాళ్లకి - ఈనాటికి.

పురోహిత్ శ్వాసహారి: దీనివి వ్యాధిఆరంభదశ యందే వాడిన యెడల గళ్ళపడిపోవును. పూర్తిగ ఆడకుండుట తగ్గిపోవును. అజీర్ణము తొలగును, జీర్ణశక్తి వృద్ధి అగును. బలమువచ్చేకొద్దీ పూర్తిగ తిరుగుబ బలపడి ఉబ్బసమువ్యాధి మాయమగును.

శ్వాసహారి: (నల్లవర్ణం ప్యాకింగుగలది) ఉబ్బసము, కష్టముగా శ్వాసవిడుచుట, పురయం పూటపుండు దగ్గు, చిరకాలముగా నాటుకొని యుండు రొమ్మువడిశము, వీటిని హరించును.

ఫుల్రేపులతో జూరిన అజీర్ణముకు (మెరిగి ప్యాకింగుగల) శ్వాసహారి కాంపౌండు మిక్కిలి ఉపయోగకారిగావుండును.

3-6-12 డొస్సుల డబ్బాలవెల రు 3-0-0, 5-12-0, 10-0-0 లు మాత్రమే. అందరు కెమిస్టులవద్ద దొరకును. తయారుచేయువారు

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ,

కొల్హాపూర్.



PUROHIT

SHWAS-HARI

DOCTOR'S REMEDY FOR Asthma

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.

శ్రీ

దివాకర స్టోర్స్

టంకుసాల రోడ్డు. : : నెల్లూరు.

సుధాచంద్రిక.

"అన్ని శిరసు అద్భుతముగ తగ్గించును"

అన్నిచోట్ల దొరకును

శ్రీ రసము ద్రం ఫార్మసీ.

దానవాయిపేట :: రాజమండ్రి.

ఈశ్వర్ రత్నపురుష లేహ్యం

ఆంధ్రదేశ మునందు మొదటినుండియు ప్రసిద్ధికెక్కినది.

ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

మనవి

ఆనందసుధ సమస్త వ్యాధులకు 8 ఔ. సీసా రు 3-0-0.

*

ఆరోగ్యసుధ సమస్తపిల్ల సవాయి వ్యాధులకు మేహములకు 60 మాత్రలు రు 4-0-0.

*

స్త్రీసుధ స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు 4-0-0.

Note:- మా 250 రకముల మందులను మా గ్రంథములను చూచవలెను మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును. డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు, రాజమండ్రి :: (M.S. M. RY.)

* తెలుసుకోండి *

— సత్యాన్వేషి —

అమెరికా నగరంలో ఒక పెద్ద హోటల్‌లో ఒక పెద్ద వ్యాపారస్తుడు ప్రతిదినం ఒక గంటకాలం హాట్‌బాత్‌తోసహా కలికనేం ఎందుకొనేవాడట. ఆ హోటల్లోవుండిన ఇతరులంతా 'ఏమిటీవింత' అని ప్రశ్నిస్తే భూమిలో విద్యుచ్ఛక్తివుందని, అది శరీరానికి సోకితే అనేకవిధాల మంచిదని అతను వివరీకరించాడట. పూర్వం భారతదేశంలో అమలులో వుండిన 'భూశయ్యవిధానా'న్ని ఇది జ్ఞప్తికి తేగలదు గదా? దీని సత్యాసత్యాలు శాస్త్రజ్ఞులే ప్రపంచానికి నిరూపించవలసి యుంటుంది.

* * *

అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ (మద్రాసు)లో మాట్లాడుతూ, "టైమ్సు ఆఫ్ ఇండియా" సంపాదకుడు సర్. ఫ్రాన్సిస్‌లో "కన్యాకుమారిమొదలు ఖైబర్‌కనుమలవరకుంతే ఏ వార్తాపత్రికల కార్యాలయాల్లో ప్రవేశించినా దక్షిణ భారతదేశస్థులు సంపాదకవర్గంలో అందుకు వాళ్లే" అని ఉద్ఘాటించాడు. విషయపరిశీలన గావించిన ఏవ్యక్తిగాని ఇది సత్యదూరమని నిరూపించసాహసించునా? దక్షిణభారతీయుల నిరాడంబర జీవితము, కుశాగ్రబుద్ధికి ఇది ప్రశంసా వాచకముగదా?

* * *

కలకత్తామెయిల్‌లో ఇంటర్‌తరగతిలో మద్రాసుకు ప్రయాణముచేసిన ఒక భారతసైనికుడు "కలకత్తా మెయిల్ ఇంటర్‌తరగతిలో ప్రయాణముచేసే దానికన్నా జపానుతో ఒకయుద్ధంచేసి గెలవడం సులభం" అని తోటిప్రయాణీకుడితో అన్నాడట. భారతదేశంలో రైళ్లలో ప్రయాణం ఎంతదుర్భరంగా, హీనంగావుందో ఆ భారతసైనికుని ఆవేదనే ఆకారం సత్యంఅని నిరూపించగలదు.

* * *

"భారతదేశం మరియు ప్రపంచం" అను 20 పేజీల ప్రథమ భారతీయపత్రిక ప్రథమసంచిక లండన్‌లో వెలువరించదట. భారతదేశస్వాతంత్ర్యం విషయంలో ఇంగ్లండులో కృష్ణ జన్మస్థానానికేగిన ఏకైక ఆంగ్లేయుడు గై ఆల్‌డ్రెడ్ సందేశము ఆ ప్రథమసంచిక నలంకరించిందట. యావద్భారతదేశమేకాదుగదా సర్వప్రపంచం ఈ అభ్యుదయానికి వేనోళ్ల స్తుతించవదింటూరా?

* * *

అఖిలభారత పత్రికాసంపాదకుల మహాసభ (మద్రాసు) మూడుదినాలు వేడుకగా జరిగింది. కద్దువార్ "దేశాభిమాని" సంపాదకుడు ఈ మహాసభ నుద్దేశించి, "మనమంతా ఒకచోట కలుసుకొన్నాం: మనమంతా ఒకచోట అల్పాహార విందు భారగించాం: మనమంతా ఒకటిగా విడిపోయ్యాం" అని తన ఆవేదనను మన సంపాదకునితో వెలిబుచ్చాడట. ఈ మహాసభలో పెద్ద వార్తాపత్రికల బడా ప్రొప్రయిటరుసాబ్‌లు తమ నియంతృత్వానికి అడ్డులేదేమో అన్నట్లు కనబడ్డారు. చిన్న వార్తాపత్రిక సంపాదకుల రోదనను వినేదెవ్వరు? వాళ్లు దీనికి స్వస్తివాచకము చెప్పవచ్చేమో! ఈ మహాసభ పేరుకుమాత్రం బడా, చేతలకు చోటా, అని నేనంటాను. అత్యంత ప్రశంసార్హమైన ఆ తిరువాణూర్ తన ఉంస్కృత్యం అనావిమర్శనుకొంటె ఉపసంహరించుకోమనునేమో:

* * *

సమ్మెప్రదేశాలకు వెళ్లండి, రాజకీయసభలకు వెళ్లండి, రైల్వేస్టేషనుకు వెళ్లండి, గ్రామ తాలూకాల్యగట్లకు వెళ్లండి, అలాగే సాంఘిక సమావేశాలకువెళ్లండి. హెడ్‌కాంస్టేబుల్ హోదా సి.ఐ.డి.లు ఎవరికొరకో వేనికొరకో ఎప్పుడూ తిరుగుతున్నారని స్వాతంత్ర్యపిపాసులు నిర్వాదుచేస్తున్నారు. వెనక మద్రాసుప్రధానిగా వున్నప్పుడు శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచారి సి.ఐ.డి.ల నుద్దేశించి "వారే ప్రభుత్వానికి కళ్లు, చెవులు" అనివాటిన బహూక్తి సత్యాన్ని ప్రజానీకమంతా పరికరించవలసిందనిభావిస్తే తప్పేమిటి?

* * *

నెల్లూరుజిల్లాలో బహురీతుల సముపార్జించిన ధనవంతులున్నారు. భాగ్యవంతులుకాదండోయి! వీటి రెంటికి భేదముందిలెండి! వీళ్లలో ఏకొద్దిమంది దాతలో తప్ప మిగతావారుకు ధంధంస్వరూపి లక్ష్మికి 'వానకట్టు' దిగించికట్టుచున్నారు. వీరు పోయే నాడు తమవెంబడి పూరిపుల్లనుగూడ తీసుకపోవుట లేదుగదా! తమచేందిరలో ప్రాణమున్నప్పుడే ప్రజోపయోగసంస్థలకు దానమిచ్చి చిరంతరకీర్తికి పాల్పడగూడదా? "తిను, వెచ్చింపుము, దానమిమ్ము, ప్రమిదనా దీపాంకురంబుండగా" అన్న ఆమహాకవి కవికోకిలనుడిని మన కుబేరులు కొంతైనాపాటిస్తే వారిజీవితాలు సార్థకములౌవా?

ఆంధ్ర విద్యార్థి

వై. వి. రమణారెడ్డి.

ధరణీతలాను తావరనన్నె పోడుని
బంగారు మేడలో ప్రభవమంది
వాగనుశాసన నైపథోన్నతునొక్క
ఓనమాలను శక్తి నొనరదిద్ది
కుంభలింగ్రని పేరమందపంబులకేగి
ఆకలంక కళలతో నాటలాడి
మందారమకరంద మధురపంబురచి చేరి
కమనీయగీతిగా క్రమమెలింగి
కృష్ణునలలోన కొంగ్రొత్త కృతులబాడి
కింపుతయభేరి దిశల మ్రోగింపకొన్న
తెలుగువెలది కళాకాల జీవనిపటుకు
బద్యసించెడు ఆంధ్రవిద్యార్థినేను.
కలకంఠకంఠ ధిక్కార మే ల్మలబషి
మృదూహస్తం కొన్ని నేర్చుకొందు
కటికరాగ్గరగింపు గంధర్వభామినీ
మధుర వీణారావ మాలకింతు
పాండురంగమహత్త్వ ప్రాభవంబొకమాలు
కనులు ధన్యతచెంద గాంచుచుందు
వరప్రబంధోద్యాన వనిశోభిలెడు పారి
జాత వినూత్న వాసనలబూను
కలసి యొకమాఱు ఆ 'కృషీవలుని'తోడ
తెలియజేతు 'రమ్యాలోక' 'కౌశికులను'
'కాంచీకుల' గనుచు 'శృంగారవీధి'
అందుచుండెడు ఆంధ్రవిద్యార్థినేను.
గోదావరీ మహాతూలంక పావిత్య
జలములన్ దొక్కింత స్నానమాడి
కేదారమాలికా కీలితగాత్రమై
అల రామకృష్ణమ్మ వరుకరించి
హరినీల సంశోభితాంగుడు వరదుండు
రంగనాయకు వదార్చనముచేసి
జగతి ప్రసిద్ధమౌ నంత అజంతా
వింతవస్తువులన్ని వేడ్కజూచి
పుణ్యములకాకరంబయి పొంగుపుమిగుల
అమహాఋషి రమణ దివ్యాశ్రమముల
యువనిషత్సార సందేశ ముదితబుద్ధి
తవిలి విననేగెదరు ఆంధ్రవిద్యార్థినేను.
ఏదేశవాసిరా యూశాతవాహను
మగధరాజ్యశ్రీకి మరులుగొలిపె
ఏదేశవాసిరా యూయుగంధరమంత్రి
మెల్లగా చెఱబెట్టె ఢిల్లీవిభుని
ఏదేశవాసిరా యూత్యాగరాజు, సుధా
గానరుచి మంచె ధరణియెల్ల
ఏదేశవాసిరా యూరంగరావు, వ
రానువారలగుంటె ప్రయ్యంజేసె
ఏదిరా జగన్నాథ కవీంద్రుభూమి
మొగలుదర్బారు కవితాస్థి ముంచివైచె
అవెరు ఆశ్చర్యమొదవింప ఆంధ్రదేశ
మందు వరలెడు ఆంధ్రవిద్యార్థినేను.
కాలపశమున కౌరవ్యంబు గోలుపోయి
ఏడుకోటులఆంధ్రుల విచ్చుగొనుచు
యిల్లువాకిలి యెచ్చటో యెఱుంగతక
అలమటించెడు ఆంధ్రవిద్యార్థినేను.

వితా - అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేత రక్తప్రదరము, ఋతుశూలలు, ఋతుబద్ధము, నడుమునొప్పి, నిద్రలేకుండుట బలహీనము, మొదలగు గర్భాశయవ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును.

వెల సీసా రు 2-8-0.

సి. ఆర్. గోపాల్ బ్రదర్స్

ట్రంకురోడ్డు-నెల్లూరు.

మహాబల్లాతకీ రసాయనము.

శాస్త్రీయమైనది — ఏలాటి పథ్యములేనిది.

ఈ ఔషధరాజము 18 కుష్ఠములు, అన్నిబొల్లులు, క్షయలు, మూర్ఛలు, దద్దు చర్మ వ్యాధులు గ్యారంటీగా నివారించుచున్నది.

40 రోజులమందు క్రయం రూ. 10.

20 రోజులమందు క్రయం రూ. 6. పోస్టేజీ ప్రత్యేకం

యం. రామమూర్తి (ఆయుర్వేదడాక్టరు)

నెం 122. గోపురంవీధి

రంగనాయకులపేట, నెల్లూరు.

రంగాగారిపై మంత్రి రాజన్ ఆరోపణ

ధాన్యానికి గిట్టుబాటైనధర యివ్వమన్నారుగాని

రైతులను ధాన్యం యివ్వవద్దని రంగాగారు ఎక్కడాచెప్పలేదు.

ఆహారశాఖమంత్రి డాక్టర్ రాజన్‌గారు గుంటూరుజిల్లా ఆహారపరిస్థితుల సమీక్షచేస్తూ రైతులు ధాన్యం యివ్వకుండావుండుటకు ఆంధ్రరాష్ట్రీయాంగ్రెస్‌సంఘాధ్యక్షులు ఆచార్య రంగాగారు బాధ్యులని. వారిప్రకటనలు అర్థంచేసుకోకుండా నిందమోపడం అన్యాయం. ఇటీవల రంగాగారు ఉత్తరసర్కారు, నెల్లూరు జిల్లాలలోకూడా పర్యటించి వేలాది ప్రజల, రైతాంగ సభలలో వుపన్యసించియుండిరి. నైపర్యటనలలో ఎక్కడగాని రంగాగారు రైతులను ధాన్యం యివ్వవద్దని చెప్పలేదు, రంగాగారుధాన్యాలకు ధరలెక్కువని, ధరలుగిట్టుబాటుకావని చెప్పి ధాన్యాన్నిబ్లాక్‌మార్కెట్‌లోఅమ్ముట రైతు లోకానికిఅవమానకరమైన విషయమనియు, ధాన్యం ధరలపెంపకానికి రాష్ట్రమంత్రివర్గంద్వారా కేంద్రప్రభుత్వం పైఒత్తిడితేవాలని, ప్రొక్యూర్‌మెంట్‌పేరుతో, ఉద్యోగులు పోలీసులతోవచ్చి బలంచేయవస్తే రైతులు సత్యాగ్రహం చేయవలసివుంటుందని వారు పురోధించిరి. అంతేగాని ధాన్యంయివ్వకుండా బ్లాక్‌మార్కెట్‌లో అమ్మమని ప్రబోధించలేదు.

రంగాగారు 18 తేదిరాత్రి ప్రధాని, మంత్రి రాజన్‌ను కలుసుకొన్న సందర్భములో దీనిని గూర్చి ఆహారమంత్రి రంగాగారిని అడిగితెలిసికొని వుండవచ్చుగదా?

కె. హరికృష్ణచౌదరి,

సంయుక్తకార్యదర్శి, ఆం.రా. కిసాన్ కాంగ్రెసు

రంగాగారి 18 తేది ప్రకటనతర్వాత ఆ 4, 5 రోజులలోనే ధాన్యసేకరణ కుంటుపడిందా? యీ విషయాలన్నీ జాగ్రత్తగా పరిశీలిస్తే రాజన్‌గారి ప్రకటన ఆధారరహితమైనదని రుజువుకాగలదు.

ప్రభుత్వం రైతులయుక్తప్రకారం, వారినొప్పించి ప్రజానాయకుల సహాయంతో ధాన్యసేకరణ చేయవలెగాని గుంటూరుజిల్లాలోవలె రైతులమీద బలప్రదర్శన చూపడం కాంగ్రెసుప్రతిష్ఠకే భంగకరం.

కాబట్టి అధికారాహారోత్పత్తి గావించుటకు, రైతాంగానికి ప్రోత్సాహకరముగునిదంగా ధాన్యాలకు ధరలు నిర్ణయించి ధాన్యసేకరణజేయుటం వుచితం.

లోకాభిరామాయణం

* మ్యూజియంలో వుండాల్సినమనిషి ఫజల్‌హక్.
* పంజాబ్ - బంగాళారాష్ట్ర విభజనలు.
* ఐక్యకేరళం అఖిలభారతావనికి ఆనందదాయకమేగదా?
* సంస్థానాలన్నింటికి ఆదర్శప్రాయమైంది కొచ్చిన్.
* కార్మికసంఘంగా ఏర్పడదామని ఎడిటర్లనుకున్నారు.

—చండీ జగన్నాథం

ఫజల్‌హక్

ఇంతటి మేధావంతుని మరొకతాళ్ళిన కన్నారా విన్నారా? ఆంగ్లేయులే భారతదేశంలో ఇక వుండరే మని భావించి, వెళ్లిపోతాంబాబూ అని అనే ఈ రోజులలో, 'వెళ్లవద్దునాయనా, మా బాబుగదూ! ఇంక నాల్గురోజులు వుండిపోదూ!' అని బ్రతిమాలు కొంటాడు ఫజల్‌హక్. మ్యూజియంలో వుండాల్సిన మనిషి!

రాష్ట్ర విభజనలు

దేశాన్ని చీల్చవద్దు - రెండు బంగాళా రాష్ట్రాలు వద్దు. ఈ ప్రాతిపదికపై మూర్ఖ ఉద్యమం బయలు దేరింది. బంగాళంలో బయలుదేరినా, ఇది అఖండ భారతవ్యవహారం. అసలు బంగాళంలో ఏంజరుగుదు దేరినా అది ప్రాపంచిక ప్రాముఖ్యంగల విషయమై వుంటాది. కనీసం అఖిలభారత ప్రజాకోటికి సంబం ధించి వుండాలె.

ఈ ఉద్యమానికి నాయకుడు శరత్ బాబు. కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ బంగాళాన్ని విభజించ మన్నది కనుక, అది వద్దనడానికైనా శరత్‌బాబు ఈ ఉద్యమంలో చేరివుంటాడని కొందరి ఊహ.

పంజాబును చీల్చడం ఒక్కొవాని. మాజీకేంద్ర ప్రభుత్వ లా మంత్రి సయ్యద్ ఆలీ జహీర్‌గారికి ఇష్టంలేదు. అఖండ భారతావని పీఠంపై హిందూ ముస్లిం నిర్ణయాలనేకం ఏర్పాటైనాయిగదా? ఈ వేరు పంజాబ్‌రాష్ట్రాన్ని చీల్చి, పరోక్షంగా పాకి స్తాన్ విధానానికి సహాయపడవద్దని జహీర్‌సాహెబ్ అంటాడు. పాకిస్తాన్‌వస్తేన్న లేకపోతే పంజాబ్ బంగాళాలను చీల్చడమెందుకు? అందుచేత, ప్రజ లనభి గానించేముందు పెద్దలు కాస్తయోచన చేస్తే మంచిదేమో?

ఐక్యకేరళం

కేరళ పుత్రభాగ్యరాశి. భారతావనికి పరిమానంద దాయకమైన దృశ్యము ఐక్య కేరళవేదికపై గాన్పించునపుడు, ఉప్పొంగని భారత పౌరమాతు లెవ్వరు?

అనంతపద్మనాభదాసుని కిమకివల్ల కేరళరాష్ట్ర నిర్మాణానికి అత్యంతరంకంగదని యాత్రికి తెలిసింది. బ్రిటిష్ మలబార్. దక్షిణకెనరా. కూర్గు, నీలగిరిమండలం. కొచ్చిన్‌సంస్థానం (అతర్వాత దచ్చినట్లు తిరువాన్కూరు సంస్థానం)కలిసి కేరళరాష్ట్రం కావలెనని ఆశయం. సత్వరమేవ ఆశయ సిద్ధిరస్తు!

కొచ్చిన్‌సంస్థానం

కొచ్చిన్‌మహారాజా లోగడ బాధ్యతాయుత ప్రభుత్వ విషయమై ప్రకటించినపుడు గాంధీజీ ఒక సూటిప్రశ్నను అడిగివుండెను.

'అయ్యా, కొచ్చిన్ ప్రజాభీష్టప్రకారం నడిపించు సామాన్యపౌరుడపై మెలగెరవా?' అని మహాత్ముడు ప్రశ్నించివుండెను.

ఐక్య కేరళసభలో మహారాజా పల్కినవాక్య ములు ఆప్రశ్నకు యిందుమించు సరియైన సమాధా నము విచ్చినవి. అఖండభారత ఆదర్శమును గమ నించి, రాష్ట్రీ జీవన విధిని పురస్కరించుకొని ఆయనగావించిన హితోపదేశము సంస్థానాధిపతు లందరు గమనించదగినది. తక్షణమే పరిషత్తున కొచ్చిన్ ప్రవేశించునని ఆయనగావించిన ప్రకటన భారతచరిత్రలో స్వర్ణాక్షర లిఖితంకాగలదు.

ఆధునికయుగంలో భారతసంస్థానాధిపతికి మూడు పరీక్షలు నేడున్నవి. ప్రథమం పరిషత్తు ద్వితీయం బాధ్యతాయుత ప్రభుత్వం - తృతీయం అఖండభారత ఆదర్శం. ఇన్నింటా ఆదర్శపూర్వకంగా కొచ్చిన్ మహారాజా ప్రవర్తించినారు.

అనంతపద్మనాభదాసుడు ఈర్ష్యచేగాక అనుక రించెదరుగాక!

రాము కళానేత్రంలోవున్నామని జర్మీయావాసులు అపించింపుదురు.

ఎడిటర్లు

చెన్నపట్నంలో ఇటీవలం ఎడిటర్లు, మేనేజర్ల ఆసామీలు సమావేశమై. ప్రభుత్వంఅనే యంత్రం వల్ల తమకుకగం కష్టసుఖాలు చెప్పుకున్నారు.

ఏప్రెల్ 28 న ఈ రచయితలోటివారలుకూడి, యజమానులనే యంత్రాలమూలంగా తాము పడే పాట్లు వర్ణించుకొని, నివారణమార్గాలు వెతుకుతున్నారు. కార్మికసంఘంగా ఏర్పడుదామనే ఆలోచన క్రమేణ ఈ పిర్యాగ్యవుజాతికి కల్గిందట. ఇంగ్లాండులో నేష నల్ యూనియన్ మోస్తరుగా సంఘీకరించవలెనని ఆశయం. ఐతే అక్కడ 10 వేలమంది రచయిత లుంటే, ఆయుకో 8 వేలమంది యూనియనులో సభ్యులు. మొత్తంమీద 2 కోట్ల 50 లక్షల కాపీలు (పత్రికలు) అమ్ముడుపోతవి. దానితోపోలిస్తే, ఇక్క డ్లో, మనదేశంలో ట్రేడ్‌యూనియన్ కాగలశక్తి మన పత్రికా రచయితలకులేదని రఘునాథయ్యర్ అంటారు. ఈవేళకాకున్నా, రేపటికైనా యూనియన్ కాకతప్పదు. యజమానులదాడినుండి రక్షణ పొంద గోరువారికి యూనియనే శరణ్యం.

ఇటీవల అనేకపత్రికలను ఒకేఆసామీ కొనివేసి స్వేచ్ఛాభిప్రాయాన్ని అరికట్టి, స్వతంత్రరచయితను రూపుమాపుతున్నారు. ఇది తక్షణం విచారణీయాం శం కావలెనసకూడా. జర్నలిస్టుసంఘ నాయకుడు రఘునాథయ్యర్ వాదిస్తున్నారు. ఈవాదనను మేము పూర్తిగా బలపరుస్తున్నాము.

ఉప్పుధరలు: వర్తకులదోపిడి

—(o)—

ప్రభుత్వం ఉప్పుపన్ను రద్దుజేసినా ధరలుమాత్రం తగ్గడంలేదు.

భారత కేంద్రప్రభుత్వం ఉప్పుమీద పన్ను తీసి వేసినతర్వాత 73 శేర్లుగలకట్ట కంట్రోలురేటు 1-2-0 లు ఏర్పడినది. ఉప్పుకొటార్లనుండి బయటకుచేర్చే కూలీలోసహా కలసి రు 1-10-0 లు అమ్మవలసి వుండగా వర్తకులు 2-12-0 లు మొదలు 3 రూపా యలవరకు, బయటవర్తకులు 3-8-0 మొదలు 2-12-0 లవరకు అమ్ముతున్నారు. ఉప్పుపన్ను రద్దు చేయకపూర్వం కట్టధర 4-4-0 వుండినది.

ఇప్పటి కంట్రోలుధరప్రకారం వర్తకులుఅమ్మితే ఖర్చులు అన్నిపోను నికరాదాయం బస్తాకు 0-8-0 వుంటుంది. కానీ వారు బస్తాకు 1-6-0 వంతున అక్రమలాభాలను ప్రజలవద్దనుండి గుంజుతున్నారు.

అధికారములో వుంటునది కాంగ్రెసుప్రభుత్వము. యిందువిషయమై వర్తకులపైన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొన అవకాశంయివ్వక, బస్తా న్యాయ మైనధర 1-10-0 లకే అమ్మవలెనని వర్తకులను కోరుచున్నాను. ఈ దుర్భర క్షామపరిస్థితులలో పేద లకు సహాయంచేయవలసిన భాగ్యవంతులైన వర్త కులు-పేదల గంజిలోకి వుప్పుకొనవలెనుగూడా సాధ్యం గానివిధంగా ధరలుపెంచడం శోచనీయం!

ఈవిషయమై ఆచార్య రంగాగారితో సంప్రతిం చగా, వారు వర్తకులతో సామరస్యముగా చెప్పిచూ డమని. యీ అక్రమమును నివారించుటకు సామ రస్యపూర్వకంగా సాధ్యముగాకపోయిన తరువాత వారే స్వయముగా తగినచర్య జరుపజాస్తానని చెప్పిరి. శీలం సుబ్బరామానాయుడు,

కార్యదర్శి. నెల్లూరుతాలూకా కాంగ్రెస్‌సంఘం.

సూళ్లూరుపేట పాతవిద్యార్థిసంఘం.

పాతవిద్యార్థులందరు వెంటనే చందాపంపవలెను. చందా 1 రూ. మొదలు 5 రూ. వరకు వున్నది. మేనెల రెండవవారంలో వార్షికోత్సవం జరుగును. తేది వివరములు ముందు.

కాకంగి రాజగోపాల్
ప్రెసిడెంటు.

వార్తలు.

కలకత్తా కార్పొరేషను కోటను కాంగ్రెస్‌వారు పట్టుకొన్నారు. సుధీర్‌రాయ్‌చౌదరి ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నుకోబడ్డారు.

* * *

హాలెండులోజరిగే అఖిల ప్రపంచధాన్యం వుత్ప త్తిదారులసభకు మనదేశంనుండి పోయేప్రతినిధివర్గం ఆచార్యరంగాగారి నాయకత్వాన మే 8 తేది లండన్ చేరుతారట.

యీప్రతినిధివర్గసభ్యులును, కేంద్రశాసనసభ్యు లైన శ్రీ పట్లపల్లి గంగరాజుగారు ఆగస్టువరకు యూరప్‌లోని దేశాలన్నిటిలో పర్యటిస్తారట.

* * *

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన క్షణంలో విజ యోత్సవాల సందర్భంలో అమెరికాలోవలె విజయ వినాదాన్ని వినిపించుటకు ఒకగంట తయారుచేయను బెంగాల్ కౌన్సిల్ సభ్యుడు హరిదాస్ మజుందార్ 10 వేల రూపాయల విరాళమీయ వాగ్దానంచేశారు.

* * *

యిదివరలో అమలులోవున్న బిరుదప్రదానాన్ని భారత యూనియన్‌ప్రభుత్వం రద్దుచేయ ప్రజావరి షత్తు తీర్మానించింది.

* * *

గాంధీజీ వెరుగా జవహర్లాల్ విజయవుపై బీహార్ నుండిఢిల్లీచేరారు. * * *

మైసూరు సంస్థానములో బాధ్యతాయుత ప్రజాను కూలప్రభుత్వం స్థాపించవలెనని. యిదివరలో సం స్థానకాంగ్రెస్ మైసూరుప్రభుత్వాన్ని కోరింది. దానికి మే 1 నుండి సత్యాగ్రహం చేయుటకుగూడా కార్య క్రమమేర్పరచుకొన్నది. మైసూరులో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని నెలకొల్ప సంకల్పించినట్లు ఆ దివాన్ రామస్వామి. ప్రజాప్రతినిధులతో సంప్రదించిన తరువాత ప్రకటించారు. స్టేట్‌కాంగ్రెస్ సత్యాగ్రహ కార్యక్రమాన్ని రద్దుచేసుకుంది.

* * *

మద్రాసు అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీ డిప్యూటీ లీడ రుగా శ్రీ వల్లంరాజుగారిని. యస్. యస్. వరద చారి. నీలం సంజీవరెడ్డిగార్లను కార్యదర్శులుగా, మాగంటి బాపినీడుగారిని అసెంబ్లీ చీఫ్‌విప్‌గా ఎన్ను కొన్నారు. * * *

సోషలిస్టుపార్టీ, కాంగ్రెస్‌కోసరంగాక తమపార్టీ ప్రాబల్యంకోసం పాటుపడుతున్నది గాబట్టి, సోష లిస్టుపార్టీకిగాని, దానివ్యక్తులకుగాని, కాంగ్రెస్‌వాదు లెవ్వరు నిధులుప్రోగుజేసి యివ్వకూడదని. కాంగ్రెస్ పంథా, సోషలిస్టువిధానము విభిన్నముకాబట్టి ప్రజలు మోసపోకూడదని అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి ఆచార్య శంకరరావ్ దేవ్ ప్రకటించారు

* * *

భాషాప్రయుక్త రాష్ట్రముల విభజన సమస్య రాష్ట్రీయరాజ్యాంగ వుపసంఘాలు పరిశీలించుటకు వదలిపెట్టవలెనని. 27 తేది ఢిల్లీలో జరిగిన ప్రజా పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ నిర్ణయించింది

* * *

భారతప్రభుత్వ ఆహార శాఖసభ్యుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ మే 11 తేది మద్రాసువస్తున్నారు.

* * *

ప్రఖ్యాత సినిమా నటకులు కృష్ణా, భాగవత ర్లను హైకోర్టు పునర్విచారణజేసి నిర్దోషులని వదలి పెట్టింది.

పిడూరు విలేజిమునసఫ్‌కోర్టులో
సూట్ నెం. 5/46.

మోడెం వెంకటకృష్ణారెడ్డి సాకిన్-నెల్లూరుతాలూకా పిడూరుగ్రామం — వాది.

నూరుబాషా హిమాంసాహెబ్ కుమారుడు మదార్ సాహెబ్ సాకిన్ - రాపూరుతాలూకా గ్రిద్దలూరు గ్రామం — ప్రతివాది.

ప్రతివాది వాదికి వ్రాయించియిచ్చియుండే ప్రో నోటు బాకీకిగాను యీకోర్టులో అసల్‌ఫాయిదాలు మొత్తం రు 50—0—0 లకు దావాచేసియున్నాడు. దావానోటీసు, వాయిదాసమ్మనున్ను రెండుపర్యాయ ములు వాపసుకాబడి 15-5-47 తేదికి వాయిదావేయ బడివున్నది. గనుక సదరువాయిదాకు హాజరై మీఆక్షే పణలు తెలుపుకొననియెడల మీపరోక్షముగా తీర్మా నించబడును. చిట్టమూరు శేషురెడ్డి.

గ్రామమునసఫ్. పిడూరు . నెల్లూరుతాలూకా.



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

జీవమిత్ర సీసా 1-8 రు. 1—8—0
పల్చనైన యింద్రియమును గట్టిపర్చి బలము కాంతి వీర్యవృద్ధి సంభోగశక్తి నిచ్చును.
యస్. వి. శాస్త్రి అండ్ కొ, మున్నవరం, పెరిదేపిపోస్టు. (వయా) ఒంగోలు.

స్వర్ణోత్సవ-ఆగమనసందర్భంలో



పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతము

ఏబది ఏండ్లుగ ప్రజాలోకము నకు అమూల్య సేవజేయుచు ప్రజలఆరోగ్యమును పెంపొందించుచు, ఆనంద సంతృప్తి లను కల్గించి, ప్రజానురంజక మైనదని వెల్లడించుటకు గర్వించుచున్నాము.

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్
టి.నగర్ మద్రాసు.

జమీన్‌రైతు

సర్వజిత్ వైశాఖ శుద్ధ ద్వాదశి
2—5—1947 :: శుక్రవారము.

భారతరాజ్యాంగ సభ

ఆనాడు ఈమహాసభ ఢిల్లీనగరంలో ప్రారంభమైనపుడు దేశస్వాతంత్ర్య చరిత్రలో ఇది సువర్ణాక్షరములతో లిఖింపబడవలసిన విషయంగా మనం ఒకరొకరం చెప్పుకున్నాం. మహాసభ మరల నూతనవికాసాలతో సమావేశమైంది. దాని కార్యకలాపాల సింహావలోకనము చేయుడం చాల అవసరం.

నాలుగుమాసాలక్రింద డా॥ సచ్చిదానంద అధ్యక్షతన ప్రపంచ ప్రజాస్వామ్యదేశాల ప్రముఖ సందేశాలతో మహాసభ ప్రథమ సమావేశం జరిగింది. డా॥ రాజేంద్రుని శాశ్వతసభాధ్యక్షునిగా ఎన్నుకొంటూ, కార్యక్రమ నియమావళిని ఏర్పరచుకొంది. నెహ్రూపండితుడు మహాసభ మహత్తరాదర్శాలను, ఉద్దేశాలను ప్రకటిస్తూ గావించిన గంభీరోపన్యాసాన్ని అప్పుడు ప్రపంచమంతా వేనోళ్ల స్తుతించింది. నాలుగుదినాలు పలువురుప్రముఖుల చర్చల్లో పాల్గొన్నతర్వాత సమావేశాన్ని వాయిదావేసుకొన్నారు. స్వదేశసంస్థానాలకు సభలో ప్రత్యేకించిన 93 స్థానాలను వాటిలో వాటికి పంచిపెట్టుటకు నరేంద్రులతో మంతనాలు సాగించుటకు ప్రతినిధికమిటీ నొకదానిని ఎన్నుకోవాలన్న శ్రీ కె. యం. మున్షీగారి తీర్మానాన్ని మహాసభ ఆమోదించడం ప్రథమసమావేశంలో గణనీయమైనఅంశము.

రాజ్యాంగసభ రెండవసమావేశం జనవరి 20 తేది జరిగింది. ఆంగ్లేయప్రముఖులు చర్చిల్, సైమన్‌లు మహాసభ ప్రాతినిధ్యాన్ని ప్రశ్నిస్తూ గావించిన సూచనలను తీవ్రంగా ఖండిస్తూ రాజేంద్రుడు ద్వితీయ సమావేశాన్ని ప్రారంభించి, దానిలో ఒక్క ముస్లింలీగ్ తప్ప, దేశంలోగల అన్నివర్గాలు సమమైన ప్రాతినిధ్యంతో పాల్గొన్నవని, భారత నరేంద్రులు అచిరకాలంలోనే అందులో పాల్గొంటారని ప్రపంచానికి సత్యాన్ని చాటారు. సమావేశ అనుదినకార్యక్రమాన్ని ఏర్పరచుటకు ఒకకమిటీ వుండాలని శ్రీ యస్. యన్. సిన్హాగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభవారు ఆమోదించారు. ఆతర్వాత నెహ్రూపండితుని మహాసభాదర్శాలను గురించిన తీర్మానముపై రాజ్యాంగ వేత్తం, న్యాయశాస్త్ర ధురీణుల చర్చలానంతరము అది మహాసభామోదమును బడసింది. అనేకవిషయాలపై సభకు సలహాలనిచ్చుటకు 50 మంది సభ్యులతో గూడిన సలహాకమిటీని ఏర్పాటుచేయడం గమనించదగిన విషయం. సంస్థానాల రాయబారకమిటీ, రాజ్యాంగసభ రాయబారకమిటీ నరేంద్రులకు మహాసభలో ప్రాతినిధ్యం విషయమై ఒక ఒడంబడికకు రావడంగూడ జరిగింది. కొన్నిసంస్థానాలు తమ ప్రతినిధులను సభకంపినవి. త్వరలోనే మరికొన్ని సభలో పాల్గొనేందుకు సంసిద్ధమవుతున్నవి.

మహాసభ 3.వ సమావేశం ప్రారంభమైంది. ఇదువరకుజరిపిన కార్యకలాపాలను సింహావలోకనముచేసి, వివిధకమిటీలు సేకరించిన విషయాలను సమీకరించి భావికార్యక్రమాన్ని చేపట్టదలచుకొంటున్నది. సభనుప్రారంభిస్తూ,

విమర్శలు—విశేషాలు

అఖిలభారత పత్రికాసంపాదకుల మహాసభ:

మహాసభ ఆరవసమావేశం శ్రీ దేవదాస్‌గాంధీగారధ్యక్షతన మూడుదినాలు మద్రాసులో అతివైభవంగా జరిగింది. సమావేశానికి సంపాదకులనేకులు వచ్చి పాల్గొన్నారు. సంపాదకులకు ఆహ్వానసంఘం తరఫున "మెయిల్"పత్రిక సంపాదకుడు స్వాగతం చెప్పారు.

మహాసభాధ్యక్షుడు ఎన్నోవిషయాలను సింహావలోకనము చేశారు. పాలించేప్రభుత్వం ఏదైనప్పటికి వార్తాపత్రికలు తమ స్వాతంత్ర్యాన్ని, తమ హక్కులను సంరక్షించుకోవలసిందేనని ఆయన ఉద్ఘాటించారు. ఈ అభిప్రాయంతో అంగీకరించని వారుండరుగదా! మతకల్లోలాలకు సంబంధించిన వార్తల విషయంలో పలానామార్గాన్నే అన్నిపత్రికలు అనుసరించాల్సిందని ఈమహాసభ ఒకచట్టాన్ని ప్రకటించలేదు. అందుకు అందరూ సంతోషాన్ని వెలిబుచ్చారు. దీనిలోపాల్గొనని పత్రికలుగూడ మతసామరస్యానికి చక్కగా పాటుపడవలెనని సూచించారు.

సమావేశాల్ని మూడుదినాలు బాగా పరిశీలించడంతో ఈ మహాసభను పత్రికాసంపాదకుల సభగా గౌరవించేదానికన్న 'అఖిలభారత పత్రికా యజమానుల మహాసభ' అని దీనికి నామకరణంచేస్తే బాగుంటుందేమోఅనిపించింది. ఇటీవల పత్రికాప్రధానమైన సమస్యలపై ఇదికిసికొన్నచర్య ఏమిటని ఆలోచిస్తే గ్గేస్తుంది. కార్య క్రమాన్ని అతిజాగరూకతతో గమనించిన చిన్న పత్రికలవారందరు తమ నిరుత్సాహాన్ని, నిస్పృహను వెల్లడించి, సమావేశంలో

పెద్ద పత్రికల యజమానుల నియంతృత్వానికి అడ్డువేసేమో అనుకున్నారు. ఈమహాసభ పెద్దపత్రికలకు చక్కగా ఉపకరిస్తుందేమోకాని చిన్న పత్రికలకు ఏవిధమైన సేవ ఇప్పటికి చేయలేదు. చేయగలదని మంటాపథంగా చెప్పసాహసించినప్పుడు నావైపికి రారనుకుంటా!

మహాసభ కొన్ని తీర్మానాలను చేసింది వీటిలో పేర్కొనదగినవిశేషం. ఈసభ కార్యభారాన్నంతా ఒక స్టేండింగ్‌కమిటీ చేతుల్లోపెట్టారు. అది మరలా యీనెలలో సమావేశమై కార్యరంగంలో దూకుతుంది. సమావేశానికి విచ్చేసిన చిన్నపత్రికల సంపాదకులకు ఈసభ కార్యక్రమంలోగాని, తీర్మానాల్లోగాని ఏమాత్రం నమ్మకంలేకపోయింది. అందువల్ల వారికి దానివల్లభక్తి, గౌరవాలులేకపోయినవి. వారికంతా నిస్పృహే: వారిమాట తలకెక్కించుకొనేదెవరు? అన్ని పత్రికలవాళ్లకు దీనియందు భక్తి విశ్వాసాలు ఏర్పడాలంటే ఈసభ ముఖ్యంగా చిన్న పత్రికలవల్ల తమదృష్టిని మార్చుకోవాలి; వారు చెప్పేదికూడ తాము వినిపించుకోవి గమనించాలి; అప్పుడే దానిమాటకు యావద్భారతంలో విలువుంటుంది; అప్పుడే అన్నిపత్రికలు తమ స్వాతంత్ర్యానికి పాటుపడగల ఆ మహాసభకు నమోవాకాలర్పించగలవు. ఈ మహాసత్యాన్ని ఈ మహాసభ చక్కగా గమనించి పాటుపడాలి.

సంస్థానాలు : ప్రజాపరిషత్తు:

ఇటీవలజరిగిన అఖిలభారతసంస్థాన ప్రజాసమావేశంలో మాట్లాడుతూ, తక్షణం సంస్థానాల ప్రజాపరిషత్తులో పాల్గొనవలసిన అవసరాన్నిగూర్చి నెహ్రూపండితుడు విశదంచేశారు. భారతదేశ ప్రతినిధులు, సంస్థానాల ప్రతినిధులుకలిసి పాల్గొన్న ఒక ప్రజాపరిషత్తు భావిభారత రాజ్యాంగచట్టాన్ని ఏర్పరచుకొనవలసిన విషయం మనకు తెలియనిదిగాదు. కొన్ని స్వదేశసంస్థానాలు ప్రజాపరిషత్తులో పాల్గొనుటకు తీర్మానించుకొన్నవి. అందులో పేర్కొనదగినవి. బరోడా, కొచ్చిన్, గ్వాలియర్, జయపూర్ మరియు బికానీర్లు. ఇంకా కొన్ని సంస్థానాలు తాము ప్రజా పరిషత్తులో పాల్గొనకుంటే తాము అడిగిందల్లా వస్తుందను దురభిప్రాయంతో కొన్నిదినాలువేచి విషయాలను గమనించి చూడాలనుకున్నవి. 1948 సం॥రం జూన్‌నెల తరువాత తాము పరిపూర్ణ స్వతంత్రరాజ్యాలుగా ఏలుకోవచ్చుగదాయని కొందరు నరేంద్రులు అప్పుడే గాలిమేడలను నిర్మించుకొంటున్నారు. ఆ నరేంద్రులు అవిధమైన అధికారాన్ని పొందగోరడం అంత మంచిదిగాదని తెలుసుకొనుటలేదు. కాని వారు అట్టి హక్కులను గడించినా వాటిని ఎంతకాలం నిలుపుకోగలరో కాలమే చెప్పగలదు. 1948 జూన్‌నెల తర్వాత నరేంద్రులు తమ ప్రజానీకానికి వ్యతిరేకంగా సాగించేపోరాటంలో ఆంగ్లేయుల సైన్యసహాయంమీద వారు ఆధారపడజాలుట కలలోనివార్త. ఆంగ్లేయసైన్యం సంస్థానాల్లోగూడ వుండుటకు భారతీయులు, వారిదేశభక్తి, జాతీయత ఏమాత్రం వహించరు.

నేడు భారతనరేంద్రులకు మిగిలింది ఒక్కటేమార్గం వాళ్లు అఖిలభారత ఫెడరేషన్‌లో చేరడమే ఉత్తమ మార్గం. అప్పుడు ఆ ఫెడరేషన్‌కుగూడ సరిపోయే రాజ్యాంగ చట్టాన్నిచేయడంలో నరేంద్రులు యితర ప్రతినిధులతోబాటు ప్రజాపరిషత్తుకు పాల్గొనాలి. నరేంద్రులు రాజ్యాంగసభలో పాల్గొనేవిషయంలో కాంగ్రెసు మహాసంస్థవారికిగల అనుమానాలను తీర్చి, కార్యకలాపాలను కొనసాగించి వాళ్లలో కొందరు అందులో పాల్గొనేట్లుచేసింది. ఇంతచేసినతర్వాత గూడ నరేంద్రులందరు దానిలో పాల్గొనకుంటే సంస్థాన ప్రజలకు వారిపైగలభక్తి గౌరవాలను పోగొట్టుకుంటారు. అందువల్లనే, యిన్ని కార్యకలాపాలు జరిగినపిమ్మటగూడ నరేంద్రులందరు రాజ్యాంగసభలో చేరకుంటే వారు అమిత్రులుగానే గణింపబడుదురని నెహ్రూపండితుడు సూచించారు. మిగతా సంస్థానాలన్ని ఈ పండితునిసలహాను శిరసావహించి రాజ్యాంగసభలో వెంటనేచేరి స్వతంత్ర భారతరాజ్యాంగ చట్టాన్ని చక్కగా తయారుచేసేందుకు సర్వవిధముల తోడ్పడాలి.

అధ్యక్షుడు రాజేంద్రుడు, "మహాసభ దేశ విభజనకేగాక, కొన్నిరాష్ట్రాల విభజనకు గూడ సిద్ధంగావాలి: అది అట్టివిభజనమీద ఆధారపడిన రాజ్యాంగచట్టాన్ని తయారు చేయాల"ని ఉద్ఘాటించారు. ఆ ప్రముఖుడు ప్రకటించిన ఈవిషయం చాల విషాదకరమైనదని అనేకులు ఒప్పుకోక మానరుగదా! అక్టోబరు మాసాంతానికి రాజ్యాంగాన్ని తయారు చేయాలని తీర్మానించుకొన్నారు. ఈసమావేశంలో ఎనిమిది సంస్థానాల ప్రతినిధులు పాల్గొన్నారు. వారు తమ హృదయపూర్వక సహకారాన్ని మహాసభకిస్తామన్నారు. నెహ్రూపండితుడు మాట్లాడుతూ, "కొన్నిసంస్థానాలు,వర్గాలు రాజ్యాంగసభలో పాల్గొన్నప్పుడు వారు కొన్ని బాధ్యతలను ఒప్పుకొనడమేగాక, వారికి కొన్ని అధికారాలుండవచ్చును: పాల్గొనని సంస్థానాలకు యివి లేకపోగా వారు అమిత్రులుగానే గణింపబడుదురని" ఉద్బోధించారు. ఈ మహానుభావుని సత్యవచనాలను చిన్నా అనుచరులు, తక్కటి సంస్థానాలు తప్పక పాటిస్తే తమ ప్రజలకేగాక యావద్భారతదేశానికి యెంతో సేవజేసిన వారౌతారు. మొట్టమొదటపర్యాయం సభలోపాల్గొన్న నరేంద్రప్రతినిధులు, తాము కాంగ్రెసువేసిన ఎత్తులకులోబడి సభలో పాల్గొనలేదని, భారతదేశాన్ని సంయుక్త స్వతంత్రదేశంగా నిర్మించుటకు ఈ చరిత్రాత్మక కార్యరంగంలో దిగేమని ప్రపంచానికి చాటి వ్యతిరేకుల వ్యర్థప్రచారానికి స్వస్తివాచకము పలికనున్నారు. ఇతర స్వదేశసంస్థానాలుగూడ ఈమార్గాన్నే అనుసరించి భారతదేశ స్వాతంత్ర్యానికి దాటరాని కందకాలుగా యేర్పడకుందురుగాక యని ఆశిస్తున్నాం.

భారతదేశంలో అస్పృశ్యతను తూకటివ్రేళ్లతో పెకలించివైచుటకు మహాసభ మొన్నటి సమావేశంలో తీర్మానించి, సమానహక్కుల తీర్మానాన్నిగూడ ఆమోదించింది. పౌరసత్వాలను గురించిన విషయాలను పరామర్శించుటకు ఒక కమిటీని వేయవలసిందని మహాసభఅధ్యక్షుని కోరింది.

బస్తా ధాన్యంధర 13 రూ. వుండవలెను.

(6-వ పేజీ కొంద)

తో ప్రభుత్వవరం జేయమని రైతులను కోరినది.

ఆహారమంత్రి ప్రకటన - నిరసన.

అసెంబ్లీలో రంగాగారిపై రాజాజీమోపిన దోషారోపణ ఆధారంరహితమైనదని తెల్పుతూ, యిక్కడైనా కాంగ్రెసును బలహీనపరచే యిలాటినంఘటనలను కాంగ్రెసుమంత్రులు తావీయగూడదని తెల్పుతూ తీర్మానించింది.

జమీందారీరద్దు

యీమధ్య జమీందారీ రద్దువిషయమై ఆంధ్ర రాష్ట్ర జమీన్‌రైతుసంఘం, ఆంధ్రరైతుకాంగ్రెసు ప్రభుత్వానికి యిచ్చిన మెమోరాండములను ఆమోదిస్తూ, వెంటనే జమీందారీలను రద్దుజేసి, వాటిని కలెక్టర్లపరం తెయ్యాలనికోరింది. బకాయీలను రద్దు జేయాలనిగూడ తెలియజేసింది. గాజులలంక కాల్పులలో చనిపోయినవారికి సానుభూతితెల్పుతూ, విచారణకు సమాధానకమిటీ ఏర్పరిందికాబట్టి దాని నిర్ణయాలు తెలిసేవరకు రైతులు సత్యాగ్రహం చేయరాదని సలహాయిస్తూ, వెంటనే రిజర్వుపోలీసును తొలగించి, కేసులు రద్దుజేయాలని ప్రభుత్వాన్ని అర్థించింది.

చేనేత స్థితి

చేనేత కార్మికులకిచ్చేనూలు నెలలో 10 రోజులు గూడా రావడంలేదు. కాబట్టి నష్టకరమైన చేనేత మజూరీలను రద్దుజేస్తూ, చేనేత సహకారసంఘాల నభివృద్ధిపరచి చేనేతగుడ్డవుత్పత్తి వినియోగాలను వాటిపరంజేసి వారి నిరుద్యోగసమస్య బాపాలని, వారికి నూలు, రంగులు సరిగాసప్లయి జేయాలని, అన్యాయ లాభాలు సంపాయించే మధ్యవర్తులను తొలగించాలని ప్రభుత్వానికి సలహాయిచ్చింది.

స్థానికసంస్థల ఎన్నికలు.

యిన్నిరోజులుగా స్థానిక స్వపరిపాలన జరగకుండడం శోచనీయమని, వెంటనే రాష్ట్రకాంగ్రెస్ సంఘాల సలహాలతో కేసులు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ,

యిదివరలో చెల్లించిన దరఖాస్తుయుసుం ఎన్నికలు జరుగవని రాష్ట్రసంఘానికి తోచినపుడు ఇవ్వాలనో ను ముజరాయిచ్చేవిషయం ఆలోచిస్తామని, కొత్తదరఖాస్తులను స్వీకరించుటకు నిశ్చయించింది.

చిత్తూరు రైతాంగ విద్యాలయానికి వెయ్యి, వరాలా సలంటీర్ శిక్షణశిబిరానికి వెయ్యి, గుంటూరు నిర్మాణకార్యక్రమ క్షేత్రానికి 2 500 రూపాయలు మంజూరుచేయ తీర్మానించింది.

—

నెల్లూరుజిల్లాలో

మంత్రుల సంచారం

శ్రీ గోపాలరెడ్డిగారు యీక్రింది విధముగా జిల్లాలో సంచారమొనర్తురు.

9.5.47	ఉ॥	కోవూరు, అల్లూరు
	సా॥	బిట్రగుంట కావలి
10.5.47	ఉ॥	జలదంకి, బ్రాహ్మణక్రాక, చినక్రాక
	సా॥	ఉదయగిరి, వింజమూరు, నర్రవాడ దుత్తలూరు
11.5.47	ఉ॥	రాపూరు, సీతారాంపురం
	సా॥	నందిపాడు, ఆత్మకూరు, సంగం బుచ్చి

సీతారామిరెడ్డిగారు: 9 తేది కావలికిపెళ్లి, 10 తేది నెల్లూరు - గూడూరు, 11 తేది మద్రాసుకు చేరెదరలని తెలియుచున్నది.

యీ కార్య క్రమాన్ని జిల్లా కాంగ్రెస్‌వారు ఏర్పాటుజేశారు.

స్థిరాస్థి యేలం సవరణ.

25.4.47 తేది జమీన్‌రైతు సంచికలో 5 వ పేజీయందు ప్రకటించబడిన నెల్లూరు సబ్‌కోర్టు O. S. No. 103/46 స్థిరాస్థి (కోటలు)యేలం నోటీసు 2 వ షరతునందు హెచ్చుపాటదారు ధరావతుతప్ప మిగత పాటధారం దరావత్తు వానను ఇవ్వబడను అనిపున్నది. అది పొరపాటు. మిగత పాటదారుల ధరావతు వాపసుయివ్వబడును అని చదువుకోవలెను.

—కోర్టు.

నెల్లూరు గుసగుసలు

— విమర్శకుడు —

నెల్లూరు కన్యకలఅమ్మవారి ఎన్నినంవత్సరాలు. ఎన్నివేలకాష్ట్రాలు జరిగినా ఒక రేడి సాక్షమన్నా లేక పోవడం దానాకోటినీయం ఎప్పుడన్నా వరిలరితే మగవాక్షర్ మహాదేవయ్యను విలిపించడం జరుగుతున్నది. నిష్లకను కణ్యమూసుకోమంటే ఎన్నాళ్ళని మూసుకొంటుంది?

• • •

కావలి అగ్రికల్చరల్ జబిసోకలున్నదని యీ చన్వంతరరెడ్డిగా రొర్పివర్యాత తెలుస్తున్నదని, దీంపై ఏలాంటి ఆపవాదాలులేవని అయ్యవరెడ్డి వ్రాస్తున్నారు. విమర్శ్రవ్రాసేవారు కొంచం ఆలోచనా దృష్టితో వ్రాస్తేదాగుంటుంది.

• • •

నెల్లూరు రీగ్‌ఎన్నికలు జరిగినవి. అన్నారిగారు ప్రెసిడెంటు, యం. ఎ. ఖాదర్ బి. ఎ. బి. యల్. సెక్రెటరీగా ఎన్నుకోబడినట్లు వార్త.

పాకిస్థానవాదాన్నిగూర్చి అనుకూలం ప్రతికూలం వాదం తప్పింది అప్పుడప్పుడు నళయలరివి అమాయకజనానికంతా తెలివేట్లుచెప్పడం వీరి ముఖ్యకర్తవ్యంగా భావిస్తారా?

• • •

20 తేది శ్రీ విద్యాశర్మగారి అధ్యక్షాన జరిగినసభలో విద్యారణ్యసవల ఆవిష్కరణోత్సవం, వేదవిద్యావర్ధిపత్తుకు వంకా లక్ష్మీనారాయణగారు 600, ముఖమూరి లక్ష్మీనర్సయ్యగారు 1,116 రు విరాళాలువెయ్యడం జరిగింది.

• • •

హొటారుయూనియన్ సెక్రెటరీ పదవినుంచి మళ్ళీ నలాంసాహెబును తొలిగించి దస్తగిరిగారిని ఎన్నుకొన్నారట.

అన్నా! యీ శివంచిత్రం, శివంమాయ ఏమిటయ్యా? • • •

వెయింక్తి రైటింగ్ కేసులో ఒక్క రాదాకృష్ణారెడ్డికితప్ప తక్కిన 11 మందికిమాత్రం హైకోర్టుర్ బెయిలిచ్చారు. • • •

నివిమునిరి పాఠదానికి మున్నంబూస్తె కొత్తరావి ఆయుండవి పాలోహితుడు చెప్తున్నారు ఏమి సత్యరామయ్యగారూ! అది నిజమేనా?

• • •

నెల్లూరు సబ్‌మేజిస్ట్రేటుగావున్న నారాయణరావుగారిని నెల్లూరుతాలూకా డిప్టీతాసిల్దార్‌గా వేసి సత్యరామయ్యను సబ్‌మేజిస్ట్రేటుగా వేశారట

నారాయణరావుగారికి డిప్టీకలెక్టరుపని అయిందని అంగానిపాటిలో పుకారువున్నది. అది డిప్టీకలెక్టరు గాదు, డిప్టీతాసిల్దారని చదువరులు దిద్దుకోవలెను.

సత్యరామయ్య నయామకాన్నిగూర్చి అభినందింపవలెంటారు నామిత్రులు. శాశవయ్యా! కొంచం ఆలోచించవే!

• • •

దక్కెర రెడ్డిగారికి అశాశ్వతమైన రావుబహదూర్ బిరుదమునకు సంబంధించిన సన్నదుయిచ్చేందుకు కలెక్టర్‌దర్బార్ 6 తేది జరుగుతున్నది.

మీమిచ్చిన శాశ్వతమైన 'చక్కెరరెడ్డి' బిరుదానికి దర్బార్ ఎప్పుడో!

• • •

గూడూరులో ఒక అధికారే ఫుట్టి 180 లెక్కన వస్తు అమ్మినాదే యిది బ్లాక్‌మార్కెట్‌కాదా అని అడుగుతున్నారు ఒక విలేఖరి.

ఓరీ పిచ్చివాడా! అధికార్లమ్మితే అది బ్లాక్‌మార్కెట్ ఎట్లాఅవుతుందయ్యా!

• • •

వేదసంస్థ, జిల్లావిద్యార్థికాంగ్రెస్ కార్యనిర్వాహకులు విరివిగా విరాళాలిచ్చి సాయపడవలసిందని అధ్యక్షులు నందగోపాలరెడ్డిగారు అందరిని కోరుతున్నారు.

• • •

బజారులో యెలెక్ట్రిక్‌దీపాలను వెయిటప్పోకాని మంచి సెంటరులోవుండే దీపంక్రింద కావిస్తేబులు గూడ అగుపడడంలేదు. వీటన్నిటిని కంట్రాక్టరు వెంకటసుబ్బయ్యగారివద్దకైనా పంపండేమి?

• • •

1 తేది గూడూరులో శ్రీ కస్తూరిదేవి విద్యాలయ సహాయార్థం, నెల్లూరు లలిత కళానిలయం వారు ప్రదర్శించిన బాలనాగమ్మ దిగ్విజయంగా జరిగింది. వ్యాప్తులు యివ్వవలసినదానితోగూడా 1400 రూ. టిక్కెట్లు అమ్మబడినవి. పూర్తివివరములు తర్వాత.

బజారు-ధరలు.

మొలగొలుకులు పు॥ 1 కి మిల్లు దిలవరి		రు 160-0-0
కందులు	కూ॥ 1 కి	రు 20-8-0 లు
పెసలు	..	17-8-0
బంగారం (మద్రాసుధర)	స॥ 1 కి	రు 71- 0-0 లు
వెండి	తులం 1 కి	1-12-6

బస్తా ధాన్యంధర 13 రూ. వుండవలెను

స్థానిక సంస్థల ఎన్నికల తేదీలు రాష్ట్రకాంగ్రెస్ సంఘాల సలహాలతో వెంటనే ప్రకటించవలెనని ఆంధ్రకాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గం ఏప్రెల్ 26 తేది నెల్లూరులో ఆచార్య రంగాగారి అధ్యక్షతన సమావేశమైంది. పదిమందిసభ్యులు హాజరయ్యారు. ప్రత్యేకాహ్వానంపై శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్య, గోగినేని లక్ష్మీనారాయణప్రభృతులు హాజరయ్యారు. రాష్ట్రాన్ని నేడెదుర్కొంటున్న అనేక ముఖ్య సమస్యలమీద యీ దిగువతీర్మానములనుచేసిరి.

సహకార సంఘాలు

వృత్తి కానుగోలుదార్ల సహకారసంఘాల గురించి తీర్మానిస్తూ, సహకారోద్యమాన్ని నానాటికి వ్యాప్తిపరచడం కాంగ్రెసులక్ష్యమని, పాతమంత్రివర్గం ఏర్పరచిన సహకారసంఘాలలో కాంగ్రెసు రైతుకాంగ్రెసుసంఘాలు సహకరించి వాటి పురోభివృద్ధికి పాటుబడినవని, వాటిలోవుండే లోపాలను సరిదిద్ది అభివృద్ధిపరచవలసిందిబోయి వాటిని రద్దు చేయడం రైతులకు శ్రేయస్కరంగాదని, వీటిని రద్దుపరచినందువల్ల ధాన్యసేకరణలో దళారి రాజ్యం పటిష్టమేగాకుండా, గ్రామీణులకు నిత్యావసరంగా అన్నివస్తువులు దొరకడం దుర్లభమౌతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

ఆహారకొరత

యిప్పుడుండే ఆహారధాన్యాల కొరతకుతోడు గుంటూరు, రాయలసీమజిల్లాలలోని మెట్టప్రాంతాలలో మధ్యవర్తులు, మిల్లర్లుద్వారా ప్రభుత్వోద్యోగుల సహాయంతోజరిగే దొంగవ్యాపారంవల్ల ఆ ప్రదేశంలో క్షామం తీవ్రరూపం దాలుస్తుందని,

రెండోరకం వడ్లబస్తాకు ప్రభుత్వం 13 రూ. యివ్వకపోగా, ఒకప్రాంతమునుండి మరొకప్రాంతమునకు ఆహారధాన్యాలు తీసుకపోరాదనే నిషేధం వల్ల, గ్రామాల్లో యిన్సార్మల్ రేషనింగు లేనందువలనను - రైతులు దరుపుటితో వున్నారుగాన ప్రభుత్వం వెంటనే తగిన సహాయచర్యలు తీసుకోవాలని

2 మనుగుల వడ్లబస్తా 13 రూ లు వుండాలని, వచ్చేసనుసుల ధరగరి నంవత్సరం. కే మూటికి 20 పాళ్లు పెంచాలని, ధాన్యాన్ని సహకారసంఘాల ద్వారా సేకరించాలని, గుంటూరుజిల్లాను కరువుప్రాంతంగా ప్రకటించి యితరచోట్లనుండి వెంటనే ఆహారధాన్యాల సరఫరాచెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు.

ధాన్యసేకరణ.

గ్రామాలలో ధాన్యసేకరణలో అధికార్లు అనుసరిస్తున్న దౌర్జన్యాలను తీవ్రంగా నిరసిస్తూ, సామరస్యపూర్వకంగా, అవసరమైతే బోనసలిచ్చైనా సక్రమ ధాన్యసేకరణకు పూనుకొనమని ప్రభుత్వాన్ని కోరుతూ,

బ్లాక్‌మార్కెట్ వర్తకులతో సహకారం నెరపవద్దని రైతులకు సలహాయిస్తూ, రైతులపై అధికార్లచేసే దౌర్జన్యాన్ని అరికట్టమని ప్రభుత్వాన్ని కోరుతూ, చిన్నరైతులందరికి బస్తాకుయిచ్చే 8 అణాలు లాభాన్ని యివ్వమని గవర్నమెంటును కోరుతూ, యిప్పటి పరిస్థితులలో తమవద్దవుండే సరుపు ధాన్యమును ధరచాలదని వ్రాతపూర్వకమైన నిరసన

—తరువాయి 4-వ పేజీలో

ఆంధ్రదేశంపై అగ్నిదేవుని ఆగ్రహం?

కొన్నికొన్ని గ్రామాలు బూడిదైనవి - కొన్నిలక్షలు నష్టం

కొన్ని నిండుప్రాణాల్నుసైతం అగ్నిదేవుడు ఆహుతిగొన్నాడు

ఈసంవత్సరం ఆంధ్రదేశంలో మండుటెండలు కాస్తున్నాయి. యీ మండుటెండలకుతోడు గ్రామాలకు గ్రామాలు, పట్టణాల్లో వాడలకు వాడలు భస్మీపటలమయి పోతున్నవి అందులో ఏపూరిలోజూచినా కూలీలు పేదలు, హరిజనవాడలు ఎక్కువగా కాలిపోయ్యాయి. అహారంకాపూట పెట్టబోయుకొనే పాటకజనానికి కట్టుకున్న గుడ్డలుతప్ప యింకేమి లేకుండాపోయినవి. యిప్పటివరకు వచ్చిన వార్తలనుబట్టి దాదాపు 20, 30 లక్షలదాకా ఆస్తినష్టముంటుంది ఆస్తినష్టమేగాదు, ప్రాణనష్టాలుగూడా అనేకంగా జరిగాయి. యీ అగ్నిప్రమాదాల్లో ఘోరమైనది రాజమండ్రి అగ్నిప్రమాదమని ముందుపేజీలో ప్రకటించాము. అప్పట మూడు నాలుగు రోజులవరకు ఇండ్లు దహనమవుతుంటే శవాల కాలేవాసన వస్తుండినదట. యీ ప్రమాదాలకులోనైన ఆయాప్రాంతములలో స్థానిక కాంగ్రెస్‌సంఘాలు, సంఘసేవకులు శక్తికొద్ది ఆర్తులకు సాయపడుతున్నారు. వారిసహాయం చాలుతుందా? కాబట్టి వెంటనే ప్రభుత్వం నూతన గృహనిర్మాణానికి సామాను వుచితంగా యిచ్చుకొనే అవకాశంకల్పించి, కొంత ధనసహాయంకూడా చేయుట యెంతైన అవసరం. ప్రభుత్వం తప్పక బాధితులకు సాయంచేస్తుందనే ఆశిస్తున్నాము ఆ ప్రదేశంలో అగ్నిహోత్రునికి ఆహుతైన కొన్నిగ్రామాల వివరాలిస్తున్నాము, పరికించండి.

త్రోవగుంట

గుంటూరుజిల్లా త్రోవగుంటలో ఈస్టరన్ టుబేకో కంపెని గోడవున్ను 28 తేది తగులబడిందట. 60, 70 వేల రూపాయల నష్టముంటుంది. యిందులో నెల్లూరుజిల్లా పడుగుపాడు కొటంరెడ్డి సుందరరామరెడ్డిగారికి 0-10-0, యితరులకు 0-6-0 భాగాలున్నయ్యని తెలుస్తున్నది. అయితే యిందులో అదృష్ట విచిత్రముంది. యీకంపెనీని లక్షరూపాయలకు 17-తేది యిన్ష్యూరుచేశారు. 28 తేది తగలబడింది. ఫైర్ యిన్షూరెన్సు నియమాలప్రకారం వీరికబ్బు వస్తుందని శాస్త్రవేత్తలంటున్నారు.

గుంటూరు

యిచ్చట పూరిపాకలలో పనిజేసే పొగాకు కర్మాగారాలు 300 దాకా వున్నాయి. యీమధ్యనే పొగాకుకంపెనీకగులబడి చుట్టుప్రక్కలనివ్పుంటుకొని కొన్నిలక్షల నష్టమయింది. యీపూరిగుడిసెల కర్మాగారాలవల్ల ఏక్షణంలో అగ్నిప్రమాదం సంభవిస్తుందోనని పట్టణప్రజలు భయపడుతున్నారు.

భద్రాచలం

25 తేది మధ్యాహ్నం బజారులో అగ్నిప్రమాదం సంభవించింది. రెండులక్షల రూపాయలదాకా నష్టమట. ఒక్కచోటువారికిమాత్రమే దాదాపు లక్షకుపైగా నష్టంకలిగింది.

కూనవారిపాళెం

కడపతాలూకా కూనవారిపాళెం 24 తేది నిప్పంటుకొని గ్రామమంతా బూడిదయింది కాలడానికి అనువైన వస్తువులన్నీ కాలిపొయ్యాయి. ఒక స్త్రీ, ఒక పురుషుడుకూడా మరణించారు. యిచ్చట అందరు మధ్యతరగతి ప్రజలు. చుట్టుప్రక్కల గ్రామాల ఆధారంపై జీవిస్తున్నారట.

నంద్యాల

21 తేది ఒకయిల్లు నిప్పంటుకొని, ఆయింటిలో వుండే కోఆపరేటివ్ స్టోరుతోగూడా పరశురామప్రీతి ఆయింది ప్రక్కనవున్న మెడికల్ స్టోరుకుగూడా తగులుకున్నదట. దాదాపు 46 వేల రూపాయల నష్టముంటుందట.

అప్పారావుపేట

23 తేది వెంకట్రావుపాళెం, మాలపల్లెలో 50 యిండ్లు దహనమైనవి. మాలపల్లెఅంతా బూడిదతో నిండివున్నది. ప్రజలు నిలువ నీడలేక మండుటెండల్లో నల్లుండవలె మాడుతున్నారు. గ్రామస్తులు వారికి అన్నదానం చేస్తున్నారు.

కైకలూరు

22 తేది అగ్నిప్రమాదం జరిగింది. 135 యిండ్లు బూడిదైపోయినవి 7 వేల నష్టముంటుందని అంచనా.

గుమ్మడిదుర్రు

కృష్ణజిల్లా గుమ్మడిదుర్రు గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంవల్ల 72 యిండ్లు కాలిపొయ్యాయి. మంటలలోనుండి బయటకురాలేక ఒక 80 ఏండ్ల వృద్ధురాలు చనిపోయింది. నష్టం ఒకలక్ష వుంటుందట.

కొవ్వూరు

పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరులో 26 తేది గ్రామమధ్యంలోవుండే 16 యిండ్లు దగ్ధమైనవి 50 వేల రూపాయల నష్టముంటుందట.

యిదేవిధంగా అనేకచోట్ల అనేకగ్రామాలు బూడిదైపోతున్నట్లు వార్తలొస్తున్నవి.

ఇండ్లస్థలం అమ్మకం.

నెల్లూరు పోలీస్‌స్టేషనుకు పడమట, సిద్ధిపరిస్థావారంటికి ఉత్తరం అనుకొనివుండే మా యిలాకా చోటు అమ్మబడును.

సినిమాహాలు, కాలేజిహాస్టలు, అంగడికొట్లు, ఇళ్లు, యీమొదలైనవి కట్టుటకు మంచి అనుకూలమైన స్థలం. మంచిగాలి. పేట్లు అన్నిటికి సమీపం. కొనదలచినవారు నాతో సంప్రదింపవచ్చును. పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డి

పొగతోట, నెల్లూరు.

శ్రీ కస్తూరిదేవి విద్యాలయ సహాయార్థం.

6.5.47 కోవూరులో

19.5.47 బుచ్చిరెడ్డిపాళెంలో

శ్రీ చంద్రశేఖరకవిశ్రీ రచించిన

* బాలనాగమ్మ *

నాటకమును శ్రీ లలితకళానిలయం (నెల్లూరు)వారు ప్రదర్శింతురు.

అందరు సాయపడి పాఠశాల పురోభివృద్ధికి తోడ్పడవలసినదిగా ఆశిస్తున్నాము.

—కార్యదర్శి.

ఏజంట్లు కావలెను.

ఒకటవ కాపీహారి పొల్లముల అమ్ముటకు ఏజంట్లుకావలెను.

వివరములకు: యం. కుప్పుస్వామి
సామ్యూన్ కాపీవర్క్సు. ట్రంక్‌రోడ్డు - నెల్లూరు.

ప్రకటన.

డివిజనల్ యింజనీయరుగారిఆఫీసు
హైవేస్ — నెల్లూరుడివిజన్,

నెల్లూరు 25-4-47.

1947—48 సంవత్సరపు నెల్లూరు జిల్లాబోర్డు రోడ్డు మెయింటనెన్సు పనులకుగాను రిజిష్టర్డు కంట్రాక్టర్లు ఆము టెండర్లను సీలుచేయబడిన కవర్లలో నెల్లూరు హైవేసు డివిజనలు ఇంజనీయరువారి ఆఫీసు 1947 సం॥ మేనెం తే 10 ది శనివారము సాయంత్రము 5 ఘంటలలోపల చేరునట్లు పంపుకొనవలయును పదరు టెండర్లను 1947 సం॥ మేనెం తే 11 ది ఆదివారము ఉదయం 7 ఘంటల నుండి విప్పబడును. పూర్తివివరములు విపులమైన టెండర్ నోటీసులోకలవు. ఆ టెండరు నోటీసు నెల్లూరు హైవేసు ఇంజనీయరింగు శాఖకు సంబంధించిన కచ్చేరిలోనైనను దొరకును.

సి. హెచ్. మాధవరావు.
డివిజనల్ ఇంజనీరు.
హైవేసు, నెల్లూరు.

గూడూరుగ్రామ పంచాయతీకోర్టులో.

నెం. 109/46 రు.

మహమ్మద్ ఖలీపా హెబువగైరా. గూడూరు వాది
షెయ్యాం మునుస్వామివగైరా. నాయుడుపేట ప్రతివాది

యీనెంబరున ప్రతివాదుల వాదులకు యివ్వవలసిన మక్తా ధాన్యమును రాబట్టుకొనుటకు దావాచేసి నోటీసునిమిత్తం తే 8—5—47 దిన వాయిదాచేయబడియున్నది. గనుక యిందువిషయముగా ప్రతివాదులకుగల ఆక్షేపణలు ఆరోజు వుదయం 8 గంటలకు కోర్టులో తెలుపుకోవలసినదిగా కోరడమైనది.

ఏ. వీరరాఘవులు,
ప్రెసిడెంటు.

క్రొత్తరేడియో అమ్మకం

కె. బి. మాడల్ ఏడువాల్వుల బేటరీసెట్లు. క్రొత్తవి. మావద్ద అమ్మకానికి సిద్ధముగావున్నవి. కావలసిన వారు వివరములకు మాకువ్రాయండి.

రాం అండు రాం అండ్‌కో
ట్రంకురోడ్డు,
టవునుహాలుఎదురుగా—నెల్లూరు.

పక్షవాతమునకు

PARALYSIS CUPE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధనుండి మిమ్ములను విముక్తులజేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు
పక్షవాత స్పెషలిస్టు) - సంతపేట నెల్లూరు

జమీన్‌దార్లకు నష్టపరిహారమా?

— అగస్త్యరాజు సుబ్బరాయుడు.

జమీన్‌రైతులు మితిలేని పన్నులబారిన, న్యాయరహితమైన కట్టుబాట్లమూలమున, దౌర్జన్యకార్యముల వల్ల అనేకబాధలు పడుతున్నారని తెలియనివారు లేరు. జమీన్‌దారుకు యిచ్చుకొనేదానికి తగిన ప్రతిఫలము వారు పొందుటలేదు. భారతదేశంలో రాష్ట్ర ప్రభుత్వాదాయమునుండి చేసే ప్రజాభివృద్ధి కార్యములకు ద్రవ్యమునకు సర్కారు రైతులే ఎక్కువగా కూర్చుచున్నారు. జమీన్‌దారులవలన రాష్ట్రప్రభుత్వమునకు వచ్చుచున్నది తక్కువగా, జమీన్‌ప్రజలకు వినియోగమయ్యేబడ్జు ఎక్కువగాయున్నది. జమీన్‌రైతులు సర్కార్‌రైతులకంటెను ఎక్కువపన్నులు చెల్లించినను అది సాముదాయిక ప్రజోపయోగకార్యములకొరకు వినియోగపడక జమీన్‌దారీ గడీలకు "లంబోదరాయ ఉదరంపూజయామి"యన్నట్లు అగుచున్నది. జమీన్‌రైతు సోదరులందరు సమిష్టి పురోభివృద్ధికి తగు ఆర్థికవిధానమును ప్రభుత్వము ద్వారా నిర్ణయించుకొనగలుగుటకు ప్రబల ప్రతిబంధకముగా ఉండిన జమీన్‌దార్లకు కొంత పరిహార ద్రవ్యము నిచ్చుటకు ప్రభుత్వం పూనుకున్నదంటే ప్రజాభిప్రాయమునకు విరుద్ధముగా వారు ప్రవర్తిస్తున్నారని అనవలసివస్తుంది. "జమీందార్లకు ఆదాయం వస్తూండేదిగనుక నష్టపరిహారం చెల్లించే యేర్పాటు కూడా ఉంటుంద"ని రెవిన్యూమంత్రిగారు జమీన్‌దార్లకు హామీనిచ్చుచున్నారా? ఆ అధయం యెంతవరకు న్యాయబద్ధమైనదని విచారిస్తే బ్రిటీషువారికి కూడా కొంత నష్టపరిహారము యివ్వడము న్యాయముగదా అని అనిపిస్తుంది. విదేశపాలనకు పూర్వము మన పాలకులకు మనము చెల్లించేధనము మనసాముదాయకమున వారు ఖర్చు పెట్టేవారు. ఇప్పుడో - విదేశప్రభుత్వమునకు బానిసగా నిల్చి బానిసత్వానికి సహాయులై ప్రజలస్వాతంత్ర్య నిరోధకులైన యీ జమీన్‌దారులకు వారు కల్పించిన సహాయమునకుగాను ఎన్నోరెట్లు ఎక్కువగాన నిరంకుశముగా పన్నులు వసూలుచేసి దుబారచేవారికి కృంగి కృశించిన రైతులు ఇట్టిపరిస్థితులలో ఆనారోగ్యముగా నష్టపరిహారమిచ్చుట తగదని, లోకములో యెవరికైన న్యాయముగా అనుభవించ తగినదానిని వదలుకొనుటకు నష్టపరిహారము గలదు. అన్యాయముగాపొందు ప్రాప్తికి పరిహారముకద్దా! జమీన్‌దారులు యిప్పుడు జరుపుచున్న పరిపాలన, వసూలుచేయుచున్న పన్నులు అక్రమమని ప్రభుత్వం తీర్మానించియే యున్నది. దానికి తగు శాసనములు చేయుటకు సంకల్పించియుండు సమయమున అక్రమాదాయమునకుకూడా పరిహార మిస్తామనుట ఆశాసనసభ్యంలో తెలియవలెను.

చూడండి:- వెంకటగిరి, కాళహస్తి, కార్వేటినగర ప్రభుత్వములకు సైనికసంబంధమైన కార్యముల సహాయనిమిత్తం గ్రాంటుచేయబడినవని తెలియుచున్నది. వాస్తవమైతే అట్టిసర్వీసు యిప్పుడు అనవసరమైనదికనుక యిదివరకే వారివల్ల ఏలాటి వుపయోగములేనందున ఏలాటిపరిహారములేక పూర్తిగా జమీన్‌లు తొలగించవలసియుంటుంది. అన్నిజమీన్‌ల విషయమున ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకమిటీ ఆచార్య రంగాగారి అధ్యక్షమున ఒంగోలులో జరిగిన జమీన్‌రైతు మహాసభలో ఏ ప్రతిఫలము యివ్వనవసరములేకనే జమీన్‌లను రద్దు చేయవలసినదని తీర్మానించి, ఆ విషయము ప్రభుత్వమునకు నివేదించి యుండినను ప్రజాభీష్టమునకు విరుద్ధముగా నష్టపరిహార మిచ్చుటకు ప్రభుత్వమంగీకరించేవల్ల జమీన్‌రైతులకు సంబంధించినంతవరకైనా శాసనసభ్యులు తాము ప్రజాప్రతినిధులమని చెప్పుకోగలరా? ప్రజల నగౌరవపరచినట్లు వారు భావించరా? ఇదివరకే జమీన్‌రైతులు వారి ఆస్తిపర్మములదారలోని గడించినదానిని జమీన్‌దారులకు చాలవరకు యిచ్చుకున్నారు. జమీన్‌దార్లకు పరిహారమును ప్రభుత్వం నిర్ణయించేవట్ల రాష్ట్రాదాయమునుండి అభివృద్ధి విరోధకముగా సైర్సారీ ప్రజల సమిష్టిద్రవ్యము ఖర్చుపెట్టుటకుగాని, జమీన్‌దారీరైతులను యింకనుపీడించి ద్రవ్యము రాబట్టుటకు ఎవ్వరు యిష్టపడరని, ఈలాంటి శాసనములు ప్రభుత్వంచేయరాదని మనవిచేయుచున్నాము. సార్వభౌమసంతత్వరలో పరిహారములేకనే జమీన్‌దారులను తొలగించి భారతదేశ కాధ్యతాయుత ప్రభుత్వమునకు ఆర్థతచేకూర్చవలసియునని ప్రభుత్వమును కోరుచున్నాను.

అహంబ్రహ్మాస్మి

దామరమడుగు కమిటీకార్యదర్శి

చిల్లాయపాలెం శ్రోత్రియందారుగారి అల్లుడు మాపూరి భుజంగరావు ఈవూరి ఆహారసంఘానికి కార్యదర్శి. కమిటీలోని మిగతమెంబర్లుగాని, ప్రెసిడెంటుగాని, పౌరులుగాని అంతా దద్దమ్మలనుగా పరిగణిస్తూ వీరే సర్వముఃనుకొని తన నిరంకుశత్వాన్ని ప్రచండంగా తాండవింపజేస్తున్నారు.

మచ్చుకు రెండుముక్కలు చెబుతాను: చక్కెర పంపకం ఆదాయాన్నిబట్టిగాని, వరుంబడిపిబట్టిగాని, సంఖ్యనుబట్టిగాని లేక దేనినిబట్టి యేర్పాటుచేశారు? దేనిఃబట్టిచేయకపోతే అర్థమేమిటి?

గుడ్డలపంపకం అందరికీ ఒకచుట్టుతిరిగి రెండోరౌండు కొడుతుంటే బదయ్యోర్లకు ఒకపేలికైనా యిప్పటికి దక్కలేదు! ఏనాడులకంతా ఉదారంగా, హేరాళంగా యిచ్చినట్లు లెక్కలు బల్లగుద్ది చెబుతున్నవే ఒక గుడిసెలోనైనా ఒక పాతవున్నదా? ముగ్గురుండే కుటుంబానికి పదిమందికోటా యే లెక్కన దక్కింది?

బండిపట్టాలసంగతి అంతఃపుర రహస్యంగా వున్నది. —(సశేషం)

—యస్. వి. రమణారెడ్డి,
జిల్లాకాంగ్రెస్ కమిటీసభ్యుడు.

గ్రంథసమీక్ష

నాజీవితము - యం. కె గాంధీ.

ఆంధ్రీకరణం-పోలవరపు శ్రీరాములు. ప్రకాశకులు - కల్చరల్‌బుక్స్ లిమిటెడ్. పెరంబూరు. మద్రాసు. వెల రూపాయిన్నర.

లోకోత్తముడగు గాంధీజీవితమెల్లరకును నీతిబోధకము. అట్టిచరితమును చక్కని వాడుకభాషలో తెనిగించిన గ్రంథకర్త ఆంధ్రులకు మహోపకారమొనర్చినారు. చిత్రపటములను చేర్చియుండిన గ్రంథము ఇంకను ఉపయుక్తముగనుండియుండును.

—ఓరుగంటి వెంకటసుబ్బయ్య

వీరమందిరనివేదిక నెం. 8 రు.

1946 సంవత్సరము డిసెంబరునెల ప్రారంభం నుండి 1947 జనవరినెల చివరవరకు జరిగిన వీర సంస్మరణ కార్యక్రమమును విపులంగా యిందు వివరీకరించారు.

విద్యార్థి శ్రేయోదయము.

రచయిత-ఏనుగ పట్టాభిరామరెడ్డి, బి. ఏ., బి. యల్., అడ్వకేట్, నెల్లూరు.

ఈ చిరుపొత్తంలో, గ్రంథకర్త విద్యార్థులు తమ విద్యాజీవితంలో అనుసరించి సక్రమమార్గమున నడచుటకు వలయుబుద్ధిమైన విధులనుపేర్కొని, ప్రతి విద్యార్థి వాటిని అనుసరింపగోరుచున్నారు. ఈపదులు మనకు క్రొత్తవికావు. కాని వీటిలో కొన్నింటినైన మనవిద్యార్థులు అనుసరించునట్లు చేయగలిగితే నేను గ్రంథకర్తను ఎక్కువగా అభినందించగలను.

—సి. జి. కె. ఆర్.

కష్టజీవులు

— గోషా —

జిల్లా మోటార్ కార్మికసంఘం

ఏప్రెలు 26 తేది జరిగిన సర్వసభ్య సమావేశంలో (1) ఏప్రెలు 17, మరలు 23 తేదిన పట్టావర్తలు. బరిపెలు బస్సులో పెట్టుకొనివచ్చి కార్మిక సంఘసభ్యులను భయపెట్టే సబీరియా మ్యానేజర్ల, గూండాలచర్యలను, 'జాయింగు ఖండించుట; (2) మహబూబ్‌ఖా యం. వి. యస్ బస్సుసర్వీసును కొన్నతర్వాత పనిలోనుండి రాను అక్రమంగా తొలగించిన కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోమనడం; (3) ఎక్కువచార్జీలు తీసుకొనమని, బస్సుపరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకొనమని కండక్టర్లను సతీయాకంపెనీ మ్యానేజర్లు బలవంతపెట్టడాన్ని ఖండించడం; (4) దీనివిషయమై తగిన చర్య తీసుకొనేందుకు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శ్రీ పెళ్లకూరు చంద్రశేఖర రెడ్డిగార్లకు సంపూర్ణ అధికారం యివ్వడం మున్నగు ముఖ్యతీర్మానాలను చేశారు.

మోటార్ వర్కుషాప్లు.

చట్టానికి విరుద్ధంగా, కార్మికులకు యిబ్బందికరంగా, చుట్టప్రక్కల ప్రజలకు బాధాకరంగా బస్సులను, లారీలను నడివీధుల్లోరిపేరుచేస్తూండడం అంత మంచిపనికాదు.

కార్మిక మోటారుసర్వీస్.

కో-ఆపరేటివ్ కార్మిక బస్సుసర్వీస్ ప్రధాన వ్యవస్థాపకుడైన శ్రీ పెళ్ళకూరు చంద్రశేఖరరెడ్డిగారు. మద్రాసుప్రభుత్వం సైకంపెనీని సహకారచట్టంక్రింద రిజిష్టరు చేసుకోడానికి వుత్తరువు నిచ్చినట్లు తెల్పుచున్నారు.

జిల్లాతపాలా కార్మికసంఘం.

పైసంఘం ఏప్రెలు 27 తేది అవసర కార్యవర్గ సమావేశం జరిగింది. ఆదివారం అలవెన్సును ప్రతినెల జీతంతోగూడ సక్రమంగా ఇవ్వమని, సాధారణ తపాలాకార్మికులను పోస్టుమెన్‌గా ప్రమోటుచేయమని, మరుసటి జిల్లాసమావేశము గూడూరులో మే 11 తేది జరుపునట్లు తీర్మానించారు.

జట్కాకార్మికులు.

ట్రంకురోడ్డుకు కోమలవిలాస్‌ప్రక్కనవున్న జట్కా బండ్లస్టాండును తీసివేశారట. అందువల్ల జట్కాబండ్ల కార్మికులకేగాక ప్రజలకుగూడ యిబ్బందికరంగావున్నది. మునుపటివలెనే బండ్లస్టాండును నెలకొల్పి ప్రజలను యిబ్బంది తొలగించవలెను.

హరిజనవాడ.

కోవూరుతాలూకా కమ్మపాలెం అడివిలో హరిజనులు, పవర్దులమొదలగువారు ఆదర్శప్రాయమైన గ్రామాన్ని నిర్మించుకొనేందుకు కాంగ్రెసుప్రభుత్వం దాదాపు 30 ఎకరాలభూమిని మూడునెలల క్రిందనే యిచ్చింది. ప్రభుత్వం భూమినివ్వియు ఇవ్వనిట్లే అయింది అడివిలో చెట్లను నరికించేందుకు ఇంతవరకు ఉద్యోగులు తలపెట్టకపోవడం శోచనీయము. తహసిల్‌దార్ యీలవనరాన్ని గమనించి, హుషారుగా పనిచేయాలి.

శంకరనారాయణ డిక్షనరీ.

శంకరనారాయణ తెలుగు డిక్షనరీలు అమ్మకమునకు మావద్ద సిద్ధముగాయున్నవి.

వలయువారు వెంటనే ఆర్డర్లు పంపప్రార్థన.

రేట్లు:-మీడియం 10—0—0, జమ్ 5—0—0.

వెంకట్రామ అండ్ కో,
ట్రంకురోడ్డు - నెల్లూరు.

నెల్లూరు డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

స్మాలు 82/47.

గద్దం వెంచలురెడ్డి — వాది.
కమతం నరసారెడ్డి — ప్రతివాది.

యీనెంబరు వాది దావా ప్రోనోటుమొబట్టి ప్రతివాదిమీద యీదావా వేశినందుకు 8—5—47 దిన వాయిదావేశియున్నది. పదరు దావావిషయమై ప్రతివాది యేమైనా ఆక్షేపణయున్నయెడల వాయిదారోజు హాజరై తెలుపుకొనవలసినది.

వాదారి కళ్యాణసుందరం, వాదిప్లీడరు.

కుష్టు ★ బొల్లి

వగయిరా మేహవచ్చలు, పెగ, సవాయి, వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
వెంటనే క్యాటలాగుకు వ్రాయుడు.

జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు).
గోపాలపురం తూర్పుగోదావరిజిల్లా. (వయా) తుణుకు.

ఆంధ్ర దంత వైద్యాలయము - ట్రంకురోడ్డు, నెల్లూరు.

బంగారు దంతము పండ్లు కట్టబడును. దంతచికిత్స చేయబడును.



పండ్లనుండి, చీము, నెత్తురు చెడ్డవాసన వెలువడుటలైన చికిత్సచేయబడును. పిప్పిపండ్లను లాగివేయక, బాధ నివారణచేసి మందులచే నింపబడును.

సంహాయిచ్చుకాలం:— ఉదయం 8 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు.

డాక్టర్ కె. మోహనరావు, దంతవైద్యులు.

పల్లెటూళ్లు

గ్రామకమిటీలనియంతృత్వమా?

గ్రామకమిటీలు నిరంకుశంగా తమ విధులను నెరవేరుస్తున్నట్లు ప్రతిదినం దారుణమైన వార్తలొస్తున్నవి. ఒకటో రెండో కమిటీలు తమ విధులను అందరికీ సంతృప్తికరంగా నెరవేరుస్తున్నట్లుగూడ వార్త. ఇవి ఇతర కమిటీలకాదర్శప్రాయములు. గదా! వాటిని అభినందించిన వారెవ్వరూవుండరు. మనదేశంలో గ్రామస్వరాజ్యానికి పునాదులు కాగల ఈ కమిటీలు నిరంకుశంగా ప్రవర్తిస్తే మహాసుభావులమహాత్మ, రావర్యాలకు, గ్రామసౌభాగ్యానికే గొడ్డలిపెట్టు. కమిటీసభ్యులు చక్కగా తమ బాధ్యతను నిర్వహించితే అంతకన్నా వాళ్లు చేయగల మానవసేవ మరొకటుండబోదు. —సంపాదకుడు

తూర్పుబల్లవోలు.

మా గ్రామకమిటీ అధ్యక్షులు మునసబు కొమాదులు తమకు యిష్టంవచ్చిన వారికే గుడ్డలు, పీశలు పీశలుగా చక్కెరయివ్వడం జరుగుతున్నదట. వీరిని అధికారులు వెంటనే తొలగించాలి. —రైతు.

దామిరమడుగు.

14 తేది సా॥ 6 ఘంటలకు మీటింగున్నదని వర్తలు పంపిన గ్రామకమిటీ ప్రెసిడెంటు అనమయానికి మొఖంచాటుచేసి ప్రొద్దుపోయి గుడ్డ, చక్కెర పంపకం జరిపించి అందరు సభ్యులయిష్టప్రకారం జరిగినట్లు మినిట్సు పుస్తకంలో వ్రాసినారట, శ్రోత్రకాంగ్రెసు ప్రభుత్వములోగూడా యింత విరంకుశత్వమా? —విశారదుడు

నాయుడుపాళెం.

మా గ్రామకమిటీ అన్నివిధాల తమవిధులను సక్రమంగా నెరవేరుస్తున్నదంటే అతిశయోక్తి లేదు గదా! —గుర్లో దేముడు.

క్రొత్తపట్నం.

గ్రామకమిటీవారు చట్టవిరుద్ధంగా కొంతమందికి మనిషికి 2 గజాలు, కొంతమందికి 1 గజము, యింకా కొంతమందికి 3/4 గజమువంతున యిస్తున్నారు. ఒంగోలుతహశీల్దార్ సాబ్! మళ్లీయింకొక తడవ ఇట్లాచూడు. —మల్లికార్జునం

చాకిచెర్ల.

మా గ్రామకమిటీ ఎంతో బాగా పనిచేస్తుంది. ఇతరవూళ్ల కమిటీలు మాదాన్ని ఆదర్శంగా పెట్టుకోండి. —దాచూరు రామలింగారెడ్డి

కావలి.

బ్రాహ్మణేతరులవచ్చి గుడ్డకు చీటీయివ్వమంటే ప్రస్తుతం స్టాకులేదంటారు. బ్రాహ్మణులంటే, వారికి కావలసినదానికన్నా అధికంగా మందిరవాలకు చీట్లు యిస్తారు. గ్రామప్రెసిడెంటు బాగాచదువుకొన్న వకీలైనందులకు ఇది నిదర్శనమా? —స్టేషన్ కోటాగుడ్డ

పందువనాగులవరం.

మా గ్రామకమిటీ ఛేర్‌మెన్ మగవాళ్ళకు 1 కి ½ గజము గుడ్డయిస్తున్నారు. బోర్డుస్కూల్ హెడ్ మాష్టరా ఛేర్‌మన్! —గుడ్డదొరకనోడు.

దర్శి.

అరవల్లిపాడు చన్నారెడ్డి నరసింహారావు పొగాకు ట్యాటీపడకుండాదాచి దొంగతనంగా అమ్మచూడగా వుద్యోగులు పట్టుకొని రు 250 జరిమానా విధించారట. —పొగాకుచుట్ట

సర్వేపల్లి.

మా గ్రామకమిటీ ప్రజలకష్టాలను ఆలోచించడం లేదు. అల్లాడిపోతున్నారు ప్రజలు. చక్కెర పంపకంలో విరాకావలసినవారికి యిల్లే అన్నారు. —శేషగుళ్ళంగడి.

ముప్పవరం.

పేరిదేవికివర్చిన గుర్తంకోటాలో గబ్బరకాన్ని వాళ్లిళ్లకిచ్చి మంచివాటిని ప్రెసిడెంటు, కరణం పంచుకున్నారట. చక్కెరపంపకం అధ్వాన్నంగావుంది. సివిల్ సప్లయిఆఫీసర్ జనాబ్! కొంచెం హెచ్చరించాలి. —గూడదారి.

బుచ్చి.

బచిరెరచిన 6 నెలలకు ఒక పంతులొచ్చాడు. రొంబా మంచివాడు.

> క॥ అన్నా! మనదంత్రులనుమ
> నస్సాక్షులెట్టి లేదుగాని పంతులుకాదా.
> ఎం.ఏ లు ఎన్నోజ్ఞదరివినగావి,
> తప్పక తప్పిపోవుదు గదరానుమతీ॥
>
> —పూల్లోవాళ్లు.

చింతపూడి నాగులవరం.

వాసూరు బోర్డుస్కూలు హెడ్‌మాస్టరు ఒక క్రైస్తవ వుపాధ్యాయునిమీద కత్తికట్టారట. ఏమిఅన్యాయం? దేవుడులేడూ! పర్యంత యుంచరూ! -పిల్లోడు.

చింతపూడి.

బోర్డుస్కూల్ హెడ్‌మాస్టరుకు ఏ మిటీ చేస్మెంజనో, పోస్టుమాస్టర్ఎనో యిచ్చారు! పిల్లోళ్లకి ఏమి చదువా పంచ్యా? —విద్యార్థిని

మల్లాం.

మావూరికివేయబడిన ఆయ్యోష్టురాకే! వచ్చినా వుండరే! ఇది నాగ్రహబారమా? —స్కూలు.

చింతారెడ్డిపాళెం.

> ఆ॥ వె॥ చింతరెడ్డిపాళెంచేసినకర్మమే
> ఉండివట్టిస్కూలు ఊడిపోయె,
> మరలవచ్చునట్టి మార్గమే వుండదా?
> విశ్వదాభిరామ వినరవేమ॥
>
> —రామావరుల శేషయ్య.

బొడ్డువారిపాళెం.

మావూరిపోష్టు కొడవలూరునుండి తలమంచికి మార్చడంతో రొంబాతంటాలుపడతుందాము. పోస్టల్ ఇన్స్పెక్టర్ జనాబ్! ఏక్‌దఫా ఐసాదేకో! —కొడూరు రమణారెడ్డి

బాలిరెడ్డిపాళెం.

గండవరం శేషురెడ్డిలక్షైరు ఒకేసారి రెండు కుట్టు దూడలు పుట్టినవి. ఊరిగ్రామస్థులందరూవచ్చి చూస్తున్నారు. —వర్పు సుబ్బరామయ్య.

నాగూరు.

అగ్నిప్రమాదమువల్ల వలబడియిళ్ళదాకా నష్టమైనవి. ప్రజలేగాక పశువులుగూడ తిండికిదిస్తున్నవి. రక్షించే మహానుభావులులేరా? —బె. మాణిక్యాలావు.

వెంకటగిరి.

మా స్కూలును ప్రస్తుతంవున్నచోటునుండి యింకో చోటికి మార్చండి. లేకుంటే గబ్బు భరాయించలేము. —యిబ్బందిపడుచున్నవాళ్ళు.

రాపూరు.

రాపూరు - గూడూరు రైనులో యీ వేసంగిలో ఒకేట్రిప్పు బస్సు తిరుగుతుంది. ప్రజల బాధలు వర్ణనాతీతం. —బి. పెంచలనర్సారెడ్డి

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో.

E.P. 248/46 & E.A. 53/47.

S. C. No. 255 of 45.

రావపూటి శేషాచలంశెట్టి .... వాది.

ఆనం రంగారెడ్డి, కాకర్లవారివీధి - నెల్లూరు .... ప్రతివాది.

పై నెంబరులో డిక్రీహోల్డరగు రావపూటి శేషాచలంశెట్టి పేరాలూరు స్థిరాస్థి యాంమునకు తేగోరి దరఖాస్తుచేసినందులకు యీలం షరత్తులు నిర్ణయించుటకున్నూ సదరు యీలంలో డిక్రీహోల్డరు పాటపెట్టుకొనుటకు వుత్తర్వు యిచ్చుటకున్నూగాను తే 23—6—1947 దికి వాయిదా వేయబడివున్నది. గాన వీరు సదరుతారీకు యీకోర్టుకుహాజరై ఆక్షేపణ ఉన్న తెలుపుకొనవలసినది.

యడ్వ. శివరామయ్య, వాదిప్లీడరు.

జమీన్‌రైతు : సంవత్సరం చందా రు. 5—0—0. 6 నెలలకు రు. 2—12—0.



క్షీరబల

పక్షవాతము - రక్తవాతము - కీళ్లనొప్పులు మొదలగు సమస్త వాతవ్యాధుల పోగొట్టును.

కల్పాశ్రమము — నెల్లూరు

ఆంధ్రపిక్చర్సు డిస్ట్రిబ్యూటింగ్ Co., రేపల్లె-గుంటూరుజిల్లా

మా కంపెనీయందు హిందీ, తెలుగు, అరవము వగయిరా భాషలలో క్లాసుసోషలు స్టంటువగయిరా పిక్చరు సరసమైన వరసంఖ్య పిక్చరు హైర్కు సకాలములో మా ఆఫీసుద్వారా అందరు యగ్జిబిటర్లకు సప్లయిచేయబడును: వివరములకు పై అడ్రస్సుకు తెలియజేయుడు.

N. B: క్రొత్తగాటెంటువారుగా మా కంపెనీయందు పనిచేయగోరువారు తమ లోగడ అనుభవముల సర్టిఫికేట్లు క్వాలిఫికేషన్సుతో సహా రు 0—1—0 లు పోస్టుటిక్కెట్లు పంపిన వివరములు తెలుపబడును.

ఇట్లు,

వై. కనకసుందర్రావు,

జనరల్ మేనేజరు, ఆంధ్ర పిక్చర్సు డిస్ట్రిబ్యూటింగు Co., H. O. రేపల్లె.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి: 16, పుగళియస్ట్రీటు, తెప్పకుళం, P. O.

అన్ని మందుల షాపులలోను దొరకును.

బొంబాయినుండి మరల వచ్చారు


మూలవ్యాధి, భగందరాలకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును.

పైల్సుస్పెషలిస్టు డా॥ ధనంజయునాయుడు

శిఖరంవారివీధి — — — — — నెల్లూరు.


కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుదురు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిచొట్లు మీ చేరుమాలపై చల్లుకొనినచో చుట్టుప్రక్కలనెల్ల ఘుమఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

Agents:— Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 2

నెల్లూరుజిల్లా బ్రాహ్మణమహాసభ

27 తేది టౌన్‌హాల్లో జయప్రదంగా జరిగింది.

నెల్లూరుజిల్లా బ్రాహ్మణమహాసభ ఏప్రిల్ 27 తేది పురమందిరమున, గుంటూరు న్యాయవాది శ్రీ రాయప్రోలు లింగపరోపయాజులుగారి అధ్యక్షతన జరిగింది.

శ్రీ కూ ము లూ రు శివరామయ్యపంతులుగారు సభను ప్రారంభించారు.

ఆహ్వానసంఘాధ్యక్షులు ముంగమూరు వెంకట సుబ్బారావుపంతులుగారు కారణాంతరములవల్ల సభకు హాజరుకాజాలనందున వారిఉపన్యాసమును చింతా సత్యనారాయణగారు చదివారు. దానిలో మహాసభ జరుపు ఆశయములను వివరిస్తూ, బ్రాహ్మణుల అభ్యుదయమే దీనిప్రధానఆశయమని, ఇతర కులములయందుగాని, సంఘములయందుగాని ఏమాత్రం ద్వేషభావంలేదని వివరిస్తూ, బ్రాహ్మణుల ఆర్థిక, సాంఘిక ఆధ్యాత్మికహక్కులను న్యాయయుతంగా, శాంతంగా కాపాడుకోవాలని దానిలో శ్రీ సుబ్బారావు పంతులుగారు తెలియజేశారు.

ప్రారంభోపన్యాసం

కూములూరు శివరామయ్యపంతులుగారు తన ప్రారంభోపన్యాసంలో "ఈమధ్య జరిగిన వివిధ కుల సభల సారాంశముగా జేసుకొని బ్రాహ్మణుల పురోభివృద్ధికిపాటుబడ యిప్పటి సమావేశమైనాము. అంతే గాని బ్రాహ్మణసభ అన్నతరువాతనే అపోహపడ నవసరములేదు" అని అన్నారు.

బ్రాహ్మలనుజూచిన అందరకు ద్వేషమేనని, వారి ఆచార వ్యవహారాలను సైతం బోగొట్టుకొని అందరితోకలసి వ్యవహరిస్తుండినా వారిని ద్వేషిస్తున్నారని, కనుక నేటిస్థితి "యతోభ్రష్ట - తతో భ్రష్టః" అయిందని, ఉద్యోగములకు బ్రాహ్మణవిద్యార్థులు మార్కులుకనిపోతే కమ్యూనల్ జి.ఓ. అడ్డంవస్తుందని, వ్యక్తిసామర్థ్యమునుబట్టి నూటికి 20 మంది బ్రాహ్మణులకు ఉద్యోగాలిస్తే మొన్న అసెంబ్లీలో రాద్ధాంతమైందని — అందువలన బ్రాహ్మణులందరు ఏకమై వుత్తరోత్ర జరగవలసిన కార్యక్రమాని ఉపక్రమించాలని సూచించిరి.

"బ్రాహ్మణులు తమహక్కులు సాధించుకొని దేశమునకు రక్షకులుగా వుండవలెను. అది యితరుల సాధ్యముగాదు. మనం ఋషిసంతతివారం, కాబట్టి సనాతనధర్మములనుబోగొట్టుకొనక, కాలానుగుణంగా మార్పులుతెచ్చుకొంటూ పురోగమించవలెను." అనిచెప్పి ప్రారంభకులు వుపన్యాసమును ముగించిరి.

సంఘస్థాపకులు శ్రీ జలావల్లభుల పురుషోత్తం యం. ఏ. గారు వుపన్యసిస్తూ బ్రాహ్మణులు బ్రతకడమో లేక నశించడమో తేల్చుకోవాలని, ముఖ్యంగా ఎత్తుకుంటూనె సాధ్యముగాని కార్యక్రమాన్ని చేసుకొని ఒక్కటిగూడా నిర్వర్తించలేకపోవడం కంటే, ముందు సంధ్యావందనప్రచారము, ఆహార పరిశుద్ధిప్రచారము బ్రాహ్మణులలో ఎక్కువగా చేయవలెనని సూచించిరి.

బ్రాహ్మణుల 'సంభావన' వారి నప్రతిష్ఠపాలు చేస్తున్నదని, సంభావనంటే ఎంతదూరమైనాపోతారు గాని, శవంమోయాలంటే అంతవుండరనిచెప్తూ బ్రాహ్మణజాతి పూర్వౌన్నత్యం పొందాలంటే అందరు విధముగ కష్టించి వ్యవసాయంజేయాలని, సంభావన ఆవ క్షేత్రాలలో సమూలన్నిసరిదిద్దుకొని కృషిచేయాలని చెప్పారు.

తిరుపతి వెంకటేశ్వరుని సన్నిధానంలో రాయలసీమ యూనివర్సిటీని స్థాపించబూనడం దేవునికే అపచారంజేసినట్లని, అదిన్నూలో ప్రచారకులందరికి పైవర్తిని వారికివ్యకొటలో ప్రచారం జేయుటకు ... సూచించిరి.

—శ్రీ ఓబ్నేటి విశ్వనాధరావు — ఉపన్యాసర్త, వర్తి ఉమామహేశ్వర పండిట్, హనుమద్వ్యాప్తి ప్రభృతులు ఉపన్యసించారు.

జిల్లాసంఘానికి ముంగమూరు వెంకటసుబ్బారావు గారిని అధ్యక్షులుగా, ధరణికోట వెంకటసుబ్బయ్యగారిని కార్యదర్శిగా, చేబ్రోలు రామచంద్రయ్యగారిని కోశాధికారిగా ఎన్నుకొన్నారు. తాలూకా సంఘాలకిగూడా కార్యవర్గము నెన్నుకొనిరి.

—మా వి.

N. V. Rama Naidu.
Managing Editor.

నెల్లూరు జిల్లాకోర్టులో

O. P No. 47 of 47.

పేరం రామాక్షమ్మ, పిటీషనరు
పేరం పిచ్చమ్మ వగైరాలు. రెస్పాండెంటు

లేటుపేరం సుబ్బారావు పేరటికి అల్లాడి సూర్యనారాయణయ్య తే 4-4-1944 దీన్ని వ్రాసియిచ్చియుండె ప్రోనోటు మొత్తము 706-15-0 పిటీషనరు రాబట్టుకొనుటాగున వారసు సర్టిఫికేటు యిప్పించవలెనని పిటీషను దాఖలు చేసుకొనియున్నారు. అందువిషయమై యెవరికైన యేదైన ఆక్షేపణ యున్నయెడల తే 28-6-47 వగైరా 10 గంటలకు కోర్టుయెదుట హాజరై తెల్పుకొనవలెను.

కోడూరు వెంకటరమణారెడ్డి
పిటీషనరు అడ్వకేటు.

ఇదే అదును! * *

నూతన గృహనిర్మాణమునకు
కావలసిన కలపసామాను యుద్ధకారణంగా
యింతకాలము లభ్యము కాలేదు.
కాని నేడు

* మైసూరు టేకు
* బలహార్‌షాటేకు
* రోజువుడ్డు

దంత్లసామాను సరసమైన ధరలకు యిస్తాము.

అక్కాన వెంకయ్య & సన్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు.

D. C. M. 78. B.



నాణ్యమైన, అధికమైన వరి, గోధుమ తదితర దినుసుల పంటలు.

మీభూమి మాగాణి అయినా లేక మెట్ట అయినా, ఇసుక లేక గులక కలిగినది అయినా దానికి తగినబలం చేకూరి, మామూలుగా పండేది అధికం కావాలంటే తగినంత ఫాస్ఫేట్లు ఎరువులురూపకంగా అవసరము.

డి. సి. ఎమ్. సూపరు ఫాస్ఫేట్లు అత్యుత్తమమైన ఎరువు. ముఖ్యంగా వరి, గోధుమ, టీ, కాఫీ, పొగాకు, రబ్బరు, చెరకు, బంగాళాదుంపలు పళ్లు, కూరగాయలు, జనప, జొన్న మొదలైన పంటభూములకు అమోఘమైనది.

మీ భూమిని తిరిగి సారవంతంగా చేయటానికి
డిసిఎమ్
సూపరు ఫాస్ఫేట్లు

సూపర్ ఫాస్ఫేట్ల ప్రయోజనాలు, వెలలు మొదలైన వివరాలకు :

డి. సి. ఎమ్. కెమికల్‌వర్క్సు, పోస్టుబాక్సు నెం. 211 నజాఫుర్‌రోడ్డు, ఢిల్లీ.

Printed and Published by N. V. Rama Naidu, at The Zamin Ryot Power Press, Danduvari Street, Nellore (Andhra)